నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం మార్చి 07, 2025 www.navatelangana.com

# నిధుల కొరతతో... పంచాయతీలు వెలవెల

- ఇన్‌చార్జీల పాలనలో ఇబ్బందులు
- ప్రత్యేకాధికారుల పాలనలో సమస్యలు తిష్ట

**నవతెలంగాణ -పెద్దవూర**

పంచాయతీలకు నిధుల లేమితో కార్యదర్శులు లక్షల్లో పెట్టుబడులు పెడుతున్నారు.అయిన నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. ఇంతకాలం అప్పులు తెచ్చి పనులు చేపట్టాం... ఇప్పటినుండి తమ వల్ల కాదని పెద్దవూర మండలంలో వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తమ ఆవేదనను నవతెలంగాణతో వెలిబుచ్చారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలగకపోయినా, ట్రాక్టర్లు డీజిల్ లేకపోయినా, మోటారు రిపేర్లు వచ్చిన, పైపులైను లీకేజీలు, వాటర్ పైప్ లైన్ లీకేజీ నిర్మాణాలు, కార్యదర్శులు చేపట్టకపోతే వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ఇంతకాలం కార్యదర్శులు సొంతంగా ఖర్చులు వేసిన ఖర్చులు తిరిగి రాకపోగా నగదు చెల్లించకుండా సామాగ్రిని షాపు నిర్వాహకులకు ఇచ్చేందుకు నిరాకరిస్తుండడంతో పనులు అన్ని నిలిచే పరిస్థితులు నెలకొన్నాయి.

**15వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వని కేంద్రం**

ప్రతి గ్రామపంచాయతీ కి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుంది ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావాల్సి ఉంది. పంచాయతీల్లో పాలకవర్గాలు లేనందున నిధులు విడుదల చేయలేమంటూ కేంద్రం చేతులెత్తేసింది. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే కేంద్రం నిధులు సక్రమంగా విడుదలై ఉండేవి కానీ ఆవేమి లేక ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పేరుకుపోతున్నాయి ఒక్కో అధికారికి మూడు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన



అస్తవ్యస్తంగా మారిపోయింది..

**సర్పంచుల పదవీ కాలం ముగిసి 13 నెలలు...**

ధ్వంసమైన రోడ్లు, మంచినీటి పైపులైన్లు, వీధిలైట్ల మరమ్మతులు నూతన అభివృద్ధి పనులను చేపట్టకపోవడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి 13 నెలలు అయినా ఇంతవరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు.దాంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది ఫలితంగా స్థానికంగా పంచాయతీ సెక్రటరీలపైనే మొత్తం భారం పడుతున్నది. అభివృద్ధి పనులు పడకేశాయి మరమ్మత్తులు అటకెక్కాయి.పెద్దవూర మండలం లో

ఎంపీడీఓ నాలుగు నెలలుగా సెలవులో ఉండడం, ఇంచార్జి ఎంపీడీ ఓ త్రిపురారం ఎంపీఓ గా పెద్దవూర ఎంపీడీఓ గా ఉండడం తో అప్పుడపుడు విధులకు హాజరు కావడం తో కొంతమంది కార్యదర్శులు విధులకు డుమ్మా కొడుతున్నారు.

గ్రామ పంచాయతీలలో విధులకు హాజారుకాక సొంత పనులు చూసుకుంటున్నారు. ఎప్పుడు చూసిన గ్రామ పంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక అధికారులు, కార్య దర్శులు ఉండక పోవడం తో గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఇప్పుడు చూసిన తాళాలు వేసి ఉంటున్నాయి. అంతేగాక ఎంపిడీఓ సెలవులో ఉండడం, ఇంచార్జి ఎంపీడీఓ ఎప్పుడు వస్తున్నారో ఎవరికీ తెలియదు. దీంతో మండలం లో ప్రత్యేక ప్రాలన పడకేసింది.

**అప్పుల పాలవుతున్న సెక్రెటరీలు**

పెద్దవూర మండలం గ్రామాలలో డ్రైనేజీ నిర్మాణం మంచినీటి పైపులైన్లు రోడ్లు కొన్ని గ్రామాల్లో వీధిలైట్ల మరమ్మత్తులను చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను పడుతున్నారు. ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమకావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది. 13 నెలలుగా పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండగా ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో పల్లెలలో సమస్యలు పేరుకు పోతుడడంతో చేసేదేమీ లేక అప్పులు చేసి పైపులైన్ల లీకేజీలు బోర్ల మరమ్మతు చేయిస్తున్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ



**నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి**

ఇంటర్ పరీక్షల సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రగతి జూనియర్ కళాశాలకు కేటాయించిన విద్యార్థులు, గురువారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ తో అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఇంటర్ విద్యా శాఖ అధికారులు,చీఫ్ సూపరింటిండెంట్లు,డిపార్టుమెంటల్ అధికారులతో కోరారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

**నాంపల్లి :** ఈనెల 5న ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మండలంలో రెండవ రోజు తెలుగు, సంస్కృతం అరబిక్, ఉర్దూ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపర్డెంట్ ఈ.రజినీకాంత్, డిపార్మెంటల్ ఆఫీసర్ ఎస్ జయప్రకాష్ తెలిపారు. గురువారం నాటి పరీక్షలకు 378 మంది హాజరు కావలసి ఉండగా 9 మంది గైర్హాజరైనట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్ షీభా బృందం తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు సెట్ -ఏ ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశారు.

## వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**నవతెలంగాణ-కేతపల్లి**

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం అన్నారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రస్తుత యాసంగిలో సాగుచేస్తున్న రైతుల వరి పొలాలను పరిశీలించారు . ఈ సందర్భంగా ఏవో పురుషోత్తం మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొలాలు ఎక్కువగా ఈనిక దశలో, ముందుగా నాటు వేసిన పొలాలు గింజ పోసుకునే దశలో ఉన్నాయని తెలిపారు. కొన్ని వరి పొలాలలో అగ్గి తెగులు గమనించినట్టు తెలిపారు. కండే ఆకారంలో మచ్చలు ఆకుల మీద గమనించినట్లయితే అది అగ్గి తెగులుగా గమనించి ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున స్ప్రే చేయాలని సూచించారు. కొన్ని వరి పొలాలలో కాండం కుళ్ళు తెగులు గమనించటం జరిగింది. దీని నివారణకు వాలిడామైసిన్, హెక్సకనాజోలు పిచికారీ చేయాలి. కొన్ని వరి పొలాలలో కంకి నల్లి గమనించటం జరిగింది. ముఖ్యంగా ఆకుల మధ్య ఈనెపై ఆకుమట్టల కాండం మీద ముదురు గోధుమ నుండి నల్లని మచ్చలు ఏర్పడతాయి. వెన్నులు పూర్తిగా లేదా పాక్షికంగా తాలుగా మారడం లేదా వంకర తిరిగి ఉండడం లేదా గింజల మీద మచ్చలు కనపడతాయి అని అన్నారు.. నివారణకు డైకాఫోల్ లేదా ప్రొఫెనోఫోస్ లేదా స్పైరోమేసిఫిన్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ విధంగా రైతు సోదరులంతా తమ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి వరి పొలంలో తగు నివారణ చర్యలను చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు రైతులు సోమయ్య, నర్సయ్య, పాపయ్య పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్ఆర్కే కు సన్మానం

**నవతెలంగాణ-నకిరేకల్**

ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎస్పిఆర్ పాఠశాలకు చెందిన సుందరి శివరామకృష్ణ (మ్యాథమెటిక్స్) ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభ ప్రాంగణంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గా ఎంపికైన శివరామకృష్ణ ను ఐ బి ఓ చైర్మన్ రామకృష్ణ, ప్రముఖ సినీ నటులు అశోక్ కుమార్ తదితరులు సన్మానించారు.



## కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలు పంపిణీ

**నవతెలంగాన-చిట్యాల**

మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంకు చిట్యాల బ్రాంచ్ ఆవరణలో గురువారం ఎంపిక చేసిన పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు.మొత్తం 26 మంది లబ్దిదారులకు 22 లక్షలు రుణం మంజురుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వంశీ, జిల్లా పశుసంవర్థక , పశు వైద్య అధికారి డా. జి.వి.రమేష్ , సహాయ సంచాలకులు డా. సయ్యద్ ముస్తాక్ ఖాద్రి, చిట్యాల మేనేజర్ వరప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, చిట్యాల, ఉరుమడ్ల పశువైద్య అధికారులు డా. వి. అభినవ్, డా.అమరేందర్, మదర్ డైరీ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ చెన్నారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొప్పని లింగయ్య మృతికి సంతాపం

**నవతెలంగాణ -నకిరేకల్**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కు చెందిన తాపీ మేస్త్రి బొప్పనీ లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట నాయకులు బి. సైదులు, సిహెచ్. రాజశేఖర్, బి కృష్ణ, బి యాదగిరి, వి నక్షత్, సతీష్, పి సాగర్, అశోక్, అశ్విన్, వెంకన్న, మల్లయ్య ఉన్నారు.

## ఎస్పీఆర్ విద్యార్థుల ప్రతిభ



**నవతెలంగాణ-నకిరేకల్**

ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో నకిరేకల్ ఎస్పీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ బి.కన్నయ్య గౌడ్ తెలిపారు. పాఠశాలలోని ఏడవ తరగతికి చెందిన డి.చరణ్ సాయిరాం, 10వ తరగతికి చెందిన జి. ఖ్యాతి జిల్లా స్థాయి ఫస్ట్ ర్యాంకులు సాధించారని తెలిపారు. వీరిని ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ప్రతినిధులు సన్మానించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, పాఠశాల విజినరీ శ్రీపతి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ అభినందించారు.

## రూ.26 లక్షలతో సాగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం

**నవతెలంగాణ-నాగర్జునసాగర్**

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పరిధిలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నాలుగు వార్డులలోసీసీఈ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీను తెలిపారు. దీనిలో భాగంగా గురువారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు ఏడవ వార్డు 9వ వార్డు పండగ వార్డులలో కలుపుకొని 500 మీటర్ల మేరకు సీసీ రోడ్డును 26 లక్షల రూపాయల ఎస్ సి సబ్ ప్లాన్ నిధులతో నిర్మించనున్నట్లుగా తెలిపారు.

## నేడు వికలాంగులకు రుణాల కోసం ఇంటర్వ్యూ

**నవతెలంగాన-చిట్యాల**

సమగ్ర కార్యాచరణ ప్రణాళిక 2024-25 సంవత్సరానికి గాను వికలాంగుల కార్పొరేషన్ నుండి చిట్యాల మండలానికి ఒక్క యూనిట్ ఇవ్వడం జరిగింది.యూనిట్ 50 వేల రూపాయలు వికలాంగుల లోన్ కోసం ఆన్లైన్ లబ్ధిదారుల నిర్వహణ పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు నేడు 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ జయలక్ష్మి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకురావాలని పేర్కొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

నందికొండ మున్సిపాలిటీకి హిల్ కాలనీకి చెందిన మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పే బ్యాక్ టు సొసైటీ అనే నినాదంతో నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ఆదర్శ ఉన్నత పాఠశాల మరియు హిల్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహారాజుల సంఘం సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పూర్తితో (పే బ్యాక్ టు సొసైటీ) అనే నినాదంతో పేద విద్యార్థులకు ఎంతో కొంత సహకారం అందించాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహారాజుల సేవా సంఘం అధ్యక్షులు జి బద్రి, ఉపాధ్యక్షులు కే పుల్లారావు, కార్యదర్శి ఆర్ వీరబాబు, కోశాధికారి కె నకులరావు, సభ్యులు శ్రీనివాస్, శశిధర్, మోహన్, శివ, గోరంట్ల శివరామ ప్రసాద్, నాగరాజు, గోపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు హెచ్‌ఎం శేషు, రాజాబాబు, నాగ పద్మ సుధారాణి, శ్రీదేవి, రవీందర్, రామిరెడ్డి, బక్కయ్యలు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో 'వివిధత్ కా అమృత మహోత్సవ్'

**నవ తెలంగాణ - చండూరు**



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో చేనేత కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శనలతో కూడిన వివిధత్ కా అమృత మహోత్సవ్ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించారు. తెలంగాణ వ్యాప్తంగా 20 మంది చేనేత హస్త కళాకారులు ఈ ప్రదర్శనకు ఎంపిక కాగా నల్గొండ జిల్లా చండూరుకి చెందిన జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి, జాతీయ మెరిట్ అవార్డు గ్రహీత చిలుకూరు శ్రీనివాసులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. తమ నైపుణ్యంతో తయారు చేసిన చేనేత ఉత్పత్తులను ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు అలాగే రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మకు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు స్వయంగా వివరించారు. ఈ చేనేత కళాకారుల ఉత్పత్తులను చూసి ప్రముఖులంతా ఎంతగానో అభినందించారు. గంజి యాదగిరి చిలుకూరు శ్రీనివాసులు జాతీయ స్థాయిలో ప్రతిభచాటడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులపాటు ఈ ప్రదర్శన కొనసాగనుంది.

## పలు వివాహ వేడుకల్లో..బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

**నవతెలంగాణ-పెద్దవూర**



మండలంలోని శిరసన గండ్ల గ్రామానికిచెందిన కమ్మంపాటి సైదయ్య -పున్నమ్మ ఆహ్వానం మేరకు పెద్దవూర మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో నూతన వధూ వరులు రవి,భవాని లను,గుర్రంపోడు మండలం,మొసంగి గ్రామానికి చెందిన ఆడెపు సందీప్ ఆహ్వానం మేరకుహాజరై నూతన వధూవరులైన ఆడెపు అర్జున్-శిరీషలను గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుర్రి రామిరెడ్డి,పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, షేక్ ముస్తాఫ, గజ్జల నాగార్జున రెడ్డి, గజ్జల శివారెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, నితిన్, పోలోజు రమేష్ చారి,మల్లిఖార్జున చారి, తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య లేకుండా..

## ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

- సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నవతెలంగాణ-దేవరకొండ**



దేవరకొండ డివిజన్ పరిధిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గ్రామాలు, మున్సిపల్ కాలనీలలోని చివరి ఇండ్ల వరకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గురువారం దేవరకొండ ఆర్‌డీఓ కార్యాలయంలో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ తో కలిసి దేవరకొండ డివిజన్ పరిధిలోని మండలాలలో తాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, ఆర్ అండ్ ఆర్ భూసేకరణ అంశాలపై సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.దేవరకొండ మున్సిపాలిటీ తో పాటు, అన్ని గ్రామాలలో డిమాండ్ కు సరిపడ తాగునీటిని సరఫరా చేసే విధంగా మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ,విద్యుత్ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలలో తాగునీటి ఫ్లో వ్వాల్వును తొలగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ,దీనివల్ల తాగునీరు వృధాఅవుతుందని, దీనిపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై మాట్లాడుతూ సైట్ క్లియర్ ఉన్నచోట తక్షణమే ఫోటోలను తీసి పంపించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించే ముందు మార్కింగ్ చేసి సంబంధిత శాసనసభ్యుల ద్వారా ప్రారంభించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ వర్షాకాలంలో నియోజకవర్గం పరిధిలో అన్ని చెరువులలో నీరు పుష్కలంగా ఉంటుందని, వచ్చే జూన్ వరకు ఎలాంటి తాగు నీటి సమస్య రాకుండా చూడాలని అధికారుల ను కోరారు. నక్కలగండి రిజర్వాయర్లో నక్కలగండి తండాలో ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వలేదని, మరోసారి విచారణ జరిపించి వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. .కొండమల్లేపల్లి మండలంలోని గుడి తండా, కారోబార్ తాండ తదితర గ్రామాలలో భూసేకరణ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, మిషన్ భగీరథ ,ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్,విద్యుత్, అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు .

## కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

**నవతెలంగాణ-క్లాక్‌టవర్**



తెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాలు జీవోలు సవరించి గెజిట్ విడుదల చేసి 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికులకు వర్తించే షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లోని కనీస వేతనాల జీవోలు 2012 నుండి పెండింగ్ లో ఉన్నాయని వాటిని సవరించాలని ఎన్నో పోరాటాలు చేస్తే ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వేతనాలు తగ్గిస్తూ గెజిట్ విడుదల చేసిందని విమర్శించారు. పెట్టుబడుదారుల లాభాల కోసం వాళ్లకు అడుగులకు మడుగులొత్తడమే ప్రజాపాలన పద్ధతి అని ప్రశ్నించారు. కనీస వేతనాల సలహా మండలి లో కేంద్ర కార్మిక సంఘమైన సిఐటి యు కి ప్రాతినిధ్యం లేకుండా చేయడం అంటే కార్మికుల తరఫున పోరాటాలను అడ్డుకోవడమేనని అన్నారు. 2014 సంవత్సరం నాటికంటే తక్కువ వేతనాలు నిర్ణయిస్తూ రేవంత్ సర్కార్ జీవోలు ఇవ్వడం కార్మికుల పొట్ట కొట్టడమేనని విమర్శించారు . పెరుగుతున్న ధరల నేపథ్యంలో కార్మికుల కనీస వేతనాలు లేక తీవ్రమైన దుర్భర పరిస్థితుల్ని కార్మిక వర్గం ఎదురుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలు సవరించి 26 వేలు బేసిగ్గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు,బొంగర్ల మల్లయ్య, నోముల యాదయ్యలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సౌకర్యంగా బ్యాంకు సేవలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**కనగల్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త బ్రాంచ్ ప్రారంభం**

**నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి**



కనగల్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త బ్రాంచ్ ఏర్పాటు వల్ల కనగల్ తో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె కనగల్ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త శాఖను ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కనగల్ మండల శాఖ నల్గొండ జిల్లాలో 25వ ది అని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఆర్. సత్యనారాయణ తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర రావు మాట్లాడుతూ కనగల్ మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు తమ బ్యాంకింగ్ సేవలు అందజేయడానికి అత్యాధునిక సౌకర్యాలతో ఈ శాఖను ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఏటీఎం. మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలతో పాటు ఖాతాదారులు ఎస్ టి పి . ద్వారా లోన్లు పొందడం వంటి అనేక సౌకర్యాల్ని తమ బ్యాంకు కలుగజేస్తోందని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ ,రుణాలు వీటితో పాటుగా రైస్ మిల్లు, దాల్ మిల్లు వంటి పరిశ్రమల రుణాలు కూడా అవసరమైన ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు నుంచి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఏ .మురళీకృష్ణ, చీఫ్ మేనేజర్స్ రాజేశ్వరి, రాజేష్ , రఘురాం, బి ఆర్ ఎం కోటేశ్వరరావు, నూతన బ్రాంచ్ శాఖ మేనేజర్ మోహన్ ,ఎల్‌డీఎం శ్రామిక్,కనగల్ తహసిల్దార్ పద్మ పాల్గొన్నారు.

## తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనం లో భాగంగా గురువారం మండలంలోని చిల్లాపురం గ్రామం లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగం నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పు మళ్ళీ ఈ ప్రభుత్వాలు కూడా చేయకుండా యువత కు ఇచ్చినా హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. గ్రూప్ 4 ఇతర గ్రూపును అలాగే పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 40 లక్షల పై నిరుద్యోగులు ఉన్నారని ఉద్యోగాలన్న ఇవ్వాలని, కనీసం ఉపాధి చూపించాలన్నారు. దానికోసం జిల్లాలో స్థానిక పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధి చూపులేని పక్షంలో కనీసం నిరుద్యోగ భృతి అయిన ఇవ్వాలన్నారు, పెరిగిన ధరలకు అనుగుణంగా పదివేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, ఆశీర్వాదం, సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.

### పట్టాదారు పాసుపుస్తకాల విషయంలో

## దళారులను నమ్మి మోసపోవద్దు

- తహసీల్దార్ అనిల్ కుమార్



**నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్**

పట్టాదారు పాసుపుస్తకాల విషయంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. తిరుమలగిరి సాగర్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా ప్రభుత్వ భూముల సర్వే పూర్తి అయినది కాబట్టి కాస్తు కబ్జాలో ఉన్న వారందరిని గుర్తించి సంబందిత ఆయా గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో ప్రకటించడం కూడా జరిగిందని తెలిపారు.అర్హులైన రైతులకు అందరికీ త్వరలోనే పట్టాదారు పాసుపుస్తకాలు అధికారికంగా జారీ చేయబడతాయని పేర్కొన్నారు. రైతులు ఎవరు మధ్యవర్తులు, దళారులు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పిస్తామని చెప్పినచో నమ్మొద్దని పేర్కొన్నారు. ఎవరైన పాసు పుస్తకాలు ఇప్పిస్తానని మీతో చెబితే వెంటనే తహసీల్దార్ కార్యాలయం లో తెలియపరచాలని సూచించారు. వారి మీద క్రిమినల్ కేసు పెట్టి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# చివరి ఆయకట్టుకు అందని సాగునీరు

- గొర్రెలు,మేకలకు, పశువులగా మేతగా మారిన వరిచేలు
- ఆందోళనలో మండల రైతులు



నవతెలంగాణ-నూతనకల్

సూర్యాపేట జిల్లాకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా వస్తున్న గోదావరి నీటి విషయంలోతారతమ్యాలు కనిపిస్తున్నాయి, తిరుమలగిరి మండలం జలాల్ పురం నుండి పై 69,70, 71 డిబిఎం మెయిన్ కాలువల ద్వారా నీరు పారుతుంది. ఇందులో 69వ డిపిఎం తుంగతుర్తి నియోజకవర్గ మైన తుంగతుర్తి, మద్దిరాల నూతనకల్ మండలాలకు నీరు చేరాలి. ఇది కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతానికి నీరు రావడంలేదు.ి కానీ 71 డిబి ఎం ద్వారా నాడు సూర్యాపేట నియోజకవర్గం లోని చివరి ఆయకట్టువరకు నీరు పంట పూర్తి అయ్యే సమయం వరకు వెళ్లాయి .నేడు కోదాడనియోజకవర్గానికి చివరి మండలమైన మోతే వరకు సుమారు 80 కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామాలలో కొన్ని ప్రాంతాలకు సాగునీరు పారుతుంది కానీ నియోజకవర్గానికి నీళ్ల మాత్రం పూర్తిగా రావటం లేదు. మద్దిరాల మండలంలోని



కొన్ని గ్రామాలకు అధికంగా నీళ్ల వెళ్తూ పాలేరు వాగులో కలిసి వృథాగా కూడా పోతున్నాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా కాలవలపై పర్యవేక్షించి నీళ్ల అందని గ్రామాలకు మళ్లించాలని ఆ మండల రైతులు కోరుతున్నారు.

ఎస్సారెస్పీ కాలువకు సమీపంలో ఉన్న నూతనకల్ మండలం 17 గ్రామాలకు ఈ సీజన్లోనే నీళ్ల అంద లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా ఏప్రిల్ వరకు నీళ్ల వస్తాయనే ఆశతో అనేకమంది చెలకలను పొలాలు గా మార్చుకొని వరి సాగుచేసారు. కానీ చేతికందే సమయంలో వార బందితో నీటిని విడుదల చేయడంతో పొలాలుకు నీళ్ల రాక పంట చేతికి అందే సమయంలో పూర్తిగా ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి పూర్తిగా పెట్టి పంట చేతికొచ్చే సమయంలో వరి పొలాలు నిండిపోవడంతో తీవ్ర నష్టానికి గురవుతున్నామని తెలిపారు. అధికారులు పర్యవేక్షణ లోపంతో చెరువులకు, కుంటలకు రావాల్సిన నీళ్ల రాకుండా కొంత మంది రైతులు కాలువలకు గండ్లు పెడుతున్నారు. కాలువకు అడ్డుగా సిమెంట్ కట్ట కడుతున్నారు . మోటార్ సహాయంతో సమీపంలో ఉన్న రైతులు తమ పంటలకు నీళ్ల పారించుకుంటున్నారు .అధికారులు నిర్లక్ష్యం వీడి చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించేటట్టు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

**నిర్లక్ష్యం ప్రజా ప్రతినిదుల దా.. అధికారుల దా.?**
**సీపీఐ(ఎం) మండల నాయకులు బత్తుల జనార్దన్ గౌడ్**



నీటి సామర్థ్యాన్ని పెంచి విడుదల చేయకపోవడం నిర్లక్ష్యం ప్రజా ప్రతినిదులదా.. అధికారుల దా?. అధికారుల నిర్లక్ష్యం వల్లనే మండలానికి పూర్తి స్థాయిలో ఎస్సారెస్పీ నీళ్ల రావడం లేదు. తలాపునే ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ఉన్నా నూతనకల్, మండలంలో అనేక గ్రామాల్లో రైతులు నీటికీ నోచుకోని పరిస్థితి నెలకొని ఉంది.కావున అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ప్రతి గ్రామానికి నీరు అందించి పొట్ట దశలో ఎండుతున్న పొలాలను కాపాడాలి.

**కాంగ్రెస్ వచ్చి రైతుల కష్టాలు తెచ్చింది**
**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొన్న మల్లయ్య యాదవ్**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పరిపాలనకు వచ్చి రైతులకు కష్టాలు తెచ్చింది. నాడు నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండేది. నేడు ప్రస్తుత ఎమ్మెల్యే నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో చివరి ఆయకట్టు వరకు నీళ్లందక భూగర్భ జలాలు అడుగంటి పొలాలు ఎండిపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నీటిని అందించాలి.

**నీళ్లు అందియడం కోసం కృషి చేస్తున్నాం**
**ఎస్సారెస్పీ డీఈ హరికృష్ణ**

నేను నిరంతరం పర్యవేక్షిస్తున్న కానీ రైతుల సమస్య నా దృష్టికి వచ్చింది. నియోజకవర్గ మొత్తానికి పర్యవేక్షించాలంటే సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. నీరు చేరే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే నీళ్ల పూర్తిస్థాయిలో అందించడం కోసం కృషి చేస్తాను. వారబంది నీళ్ల వస్తాయన్న రైతులు అవగాహన లోపంతో వరి పంటలు వేశారు. ఇప్పుడు పంటలు ఎండిపోతున్నాయి. నీటి సమస్య పరిష్కారం చేస్తాం.

# పరీక్షా కేంద్రాల్లో వసతులు కలిపించాలి



- పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట

పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటు, మరుగుదొడ్లు, కళాశాలలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ సెకండ్ ఇయర్ పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం గురించి చీఫ్ సూపరింటెండెంట్ యాదయ్యను అడిగి తెలుసుకున్నారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పరీక్షలు పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని అన్నారు.నిశిత పరిశీలనతో విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి మందులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండలు బాగ ఉండటంవలన విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.జిల్లా లో ఇంటర్మీడియట్ సెకండియర్ సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలో 7695 విద్యార్థులకు గాను 7416 పరీక్షలకు హాజరయ్యారని 279 గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలకు హాజరైన మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో గురువారం పలుచోట్ల జరిగిన శుభకార్యాలకు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరయ్యారు. మన్నెం సదశివా రెడ్డి ఫంక్షన్ హాల్లో మన్నే సింహాద్రి కుమారుడి వివాహంతో పాటు రవి మహల్ లో గోపగాని వెంకన్న కుమారుడు, అంతటి విజయ్ ఫంక్షన్ హాల్లో జరిగిన శంకరమద్ది చక్రారెడ్డి కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## దోమల బారి నుండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

దోమల బారి నుండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలనిసీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ అన్నారు. పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా లో ఆయన మాట్లాడారు. పట్టణంలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం పడకేసిందని విమర్శించారు. సక్రమంగా పారిశుద్ధ్య పనులు చేయకపోవడంతో మురికి కాలువల్లో చెత్త పేరుకు పోయిందన్నారు. దీని మూలంగా దోమలు వృద్ధి చెంది పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.దీనిపై మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల కాటుతో ప్రజలు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు వెంటనే అన్ని వార్డులలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, ఒట్టే ఎర్రయ్య, బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పుటం నమూనాలు సేకరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలం పరిధిలోని అన్నారం గ్రామం ఆరోగ్య ఉప కేంద్రంలో ఏసీఎఫ్ క్యాంప్ నినిర్వహించారు. 23 మంది క్షయ అనుమానితుల నుండి స్పుటం నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్ కుపంపించారు. వ్యాధి నిర్ధారణ అయినా వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెన్పహాడ్ పరిధిలో ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు హెచ్‌సీఓ భూతరాజు శ్రీనిఅవసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ పూజ, ల్యాబ్ టెక్నీషియన్ లింగాల.రాజు, హెల్త్ అసిస్టెంట్ సుభద్ర , లక్ష్మీ ,ఆశాలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-కోదాడటౌన్

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం కోదాడ పట్టణంలోని షాదిఖానాలో 700 మంది ముస్లిం పేదలకు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేసినట్లు బాబు చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ మౌలానా అహ్మద్ నద్వి తెలిపారు.



గత పది సంవత్సరాలుగా బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ మాసం మొత్తం పట్టణంలోని అన్ని వీధుల్లో పేదలను గుర్తించి అనేక సహాయ సహకారాలు అందించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా విద్యా వైద్యం నిత్యవసరాలు కనీస అవసరాలు తీర్చడమే బాబు చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# అగ్గి తెగులు నివారణా చర్యలు పాటించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి



వరిలో వచ్చే అగ్గి తెగులు నివారణా చర్యలు రైతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వరి పొలాలను మండల వ్యవసా య అధికారి పెందోట గణేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలంలో ప్రస్తుతం అగ్గితెగులు మరియు కాండం తొలుచు పురుగును గుర్తించామన్నారు.. దీనికి రైతులు తక్షణమే నివారణ చర్యలు పాటించాలని, లేనట్లయితే అధిక స్థాయిలో నష్టం వాటిల్లి దిగుబడి చాలా వరకు తగ్గే అవకాశం ఉందన్నారు. అగ్గి తెగులు గత వారం రోజుల నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి చలి పెరగటం వలన అగ్గి తెగులు వృద్ధి ఎక్కువ అయిందని అన్నారు. వరి పైరును మొదటి దశలోనే అగ్గి తెగులును గుర్తించి మందులను పిచికారి చేయాలని అన్నారు. అగ్గితెగులు నివారణకు ట్రైఫ్లోక్సీ ట్రోబిన్, టేబ్యు కొనజోల్ లేదా ట్రైసైక్లోజోల్ ను పిచికారి చెయ్యలని అన్నారు. కాండం తొలుచుపురుగు నివారణకు కార్టైఫైడ్రాక్లైడ్ ను పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ అధికారి సత్యం శోభారాణి పాల్గొన్నారు.

# క్రియేటివ్ కార్నివాల్ టాలెంట్ హంట్ నిర్వహణ

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఐటీ శాఖ పరిధిలోని టాస్క్ ఆధ్వర్యంలో 'క్లిక్ టాక్స్' సంస్థ సహకారంతో నృత్యం, నటన, యానిమేషన్, ఫిలిం మేకింగ్, ఫోటోగ్రఫీ తదితర అంశాలలో విద్యార్థులలోని సృజనాత్మక కళలను గుర్తించే విధంగా పర్యావరణ కాలుష్యం డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా మరియు బాల కార్మిక వ్యవస్థ లాంటి సంఘ వ్యతిరేక అంశాలలో అనేక ప్రదర్శనలను ప్రదర్శించారు. ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిం మేకింగ్ లలో మహిళల రక్షణ అంశాలలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను నాటకాల రూపంలో ప్రదర్శించారు. పాటలు పాడటం, నృత్య ప్రదర్శన, నటన తదితరాలను కళాత్మకంగా ప్రదర్శించి అలరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులతో పాటుగా ప్రశంస పత్రాలను అందిస్తామన్నారు.వీరిని రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.సురేష్ కుమార్, క్లిక్ టాక్స్ సంస్థ మేనేజర్ ఆర్య కళాశాల యాజమాన్యం ప్రతినిధులు కె జైపాల్ రెడ్డి, కె పాండురంగా ప్రసాద్ రావు, యం భూపతిరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల టిపిఓ శ్రీ సాగర్ పర్యవేక్షించారు.

# యువత స్వయం ఉపాధి లో రాణించాలి

- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



యువత ఎంచుకున్న స్వయం ఉపాధిలో రాణించి సమగ్ర అభివృద్ధి చెందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బయ్య కళ్యాణ్ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ్ మొబైల్స్ షాప్ ను ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులను గౌరవించి, వారిని దైవ సమానంతో చూసుకొని వాళ్ల మన్ననాలను పొందుతూ దుకాణాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానికులు పశువుల అశోక్ యాదవ్ , మూడ్ మోహన్ నాయక్, చురకంటి విజయ్ రెడ్డి ఎస్ కే జానీ బయ్యా రవీందర్ యాదవ్ నవీల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ సభ్యుల నియామకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈ నెల 8న స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌కు సభ్యులను నియమిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ ఉత్తర్వులు జారీ చేశారు. రెండవ అదనపు జిల్లా న్యాయస్థాన బెంచికి ప్రిసైడింగ్ అధికారిగా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ సభ్యులుగా చక్రాల వెంకటేశ్వర్లు, షేక్ సైదా హుస్సేన్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్ కు ప్రిసైడింగ్ అధికారిగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, సభ్యులుగా కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్ కి ప్రిసైడింగ్ అధికారి గా జూనియర్ సివిల్ జడ్జి కుమారి భవ్య శ్రీ, సభ్యులుగా కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జునలు వ్యవహరిస్తారని ఆమె ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. లోక్ అదాలత్ విజయవంతం చేయడానికి సభ్యులు కృషి చేయాలని ఆమె కోరారు.

# సైదిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి జన్మదిన వేడుకలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జెడ్పీటిసి సభ్యుడుగాను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాను పార్టీకి ఆయన చేసిన సేవలను అభినందించారు. ఇటువంటి జన్మదిన వేడుకలను కొప్పుల సైదిరెడ్డి మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బేత శివారెడ్డి, మెట్టు మల్లయ్య, బుడగ సతీష్, నరాలశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా రఘు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన నారగోని రఘు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఆ ఫైర్ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈ నియామకం చేసింది. ఈ సందర్భంగా నారగోని రఘు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా తన నియామకంతో తన బాధ్యతలు పెరిగాయన్నారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సమాజంలో అన్యాయానికి గురైన వారికి తాను అండగా ఉంటాను అన్నారు. ఈ సందర్భంగా రఘును పలువురు బంధువులు మిత్రులు, స్నేహితులు శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, పోకల మైసయ్య వీరబాబు, విజయ్, సైదులు, నరసింహారావు, గౌసు పాల్గొన్నారు.

## 11న రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

నవతెలంగాణ-కోదాడటౌన్

స్థానిక లాల్ బంగ్లాలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 11న ఖమ్మం పట్టణంలో జరిగే పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి మాట్లాడుతూ రవన్న నక్సల్బరీ మేఘ గర్జనతో విద్యార్థి దశలో విప్లవోద్యమంలో అడుగుపెట్టి తాను తుది శ్వాస విడిచే వరకు పోరాడారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు సత్యనారాయణ రెడ్డి, మైసయ్య వీరబాబు, విజయ్ పాల్గొన్నారు.



# యాసంగికైనా.. బోనస్ అందేనా ?

- సన్న వడ్లు అమ్మి 3 నెలలౌతున్నా.. పడని బోనస్
- బోనస్ కోసం రైతుల ఎదురుచూపులు



నవతెలంగాణ-మునగాల

వానాకాలం బోనస్ రాలేదు. ఈ యాసంగిలో నైనా సన్న ధాన్యానికి బోనస్ అందేనా అని రైతులు అనుమాన పడుతున్నారు. ప్రభుత్వం బోనస్ అందిస్తుందనే నమ్మకంతో ఈ యాసంగిలో కూడా వేల ఎకరాల్లో సన్నరకం పంటలనే సాగు చేశారు. ఇప్పటికి అనేక మంది రైతులకు బోనస్ రాకపోవటంతో రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బోనస్ రాదని గుర్తించిన రైతులు తిరిగి యాసంగిలో ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లలో విక్రయిస్తారా లే దా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వానాకాలంలో సన్నరకం ధాన్యా నికి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. బోనస్ కోసం ఆశపడిన రైతులు అనేక మంది ప్రభుత్వ కొనుగోలు సెంటర్ల ధాన్యం అమ్ముకున్నారు. మండలంలో కొనుగోలు సెంటర్ల ద్వారా 24వేల 991 క్వింటాల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ధాన్యం అమ్మి మూడునెలలు దాటుతున్నా బోనస్ అందలేదని ఇంకా అనేక మంది రైతులు తెలుపుతున్నారు. బోనస్ జమ అయిందో లేదోనని రైతులు అధికారుల బ్యాంకుల చుట్టూ తిరిగి ఆరా తీస్తున్నారు. నిత్యం బోనస్ డబ్బుల కోసం ఎదురు చూస్తూ నిరాశ చెందుతున్నారు. ఎకరానికి 24 లేక 25 క్వింటాల దిగుబడి వస్తే సుమారుగా 12వేల వరకు బోనస్ వస్తుందనే నమ్మకంతో రైతులు కొనుగోలు సెంటర్లలో హరి గోసలు పడ్డారు. మిషన్లతో కోసిన పచ్చి ధాన్యాన్ని తెచ్చి మ్యాచర్ వచ్చే వరకు కొనుగోలు సెంటర్ల లో ధా న్యాన్ని ఆరబెట్టారు. వారం పది రోజుల వరకు కూడా కాంటా కాలే దు.అదే సమయంలో కురిసిన వ ర్షాలకు ధాన్యం తడవ కుండా కుప్పలు చేయటం. ప్లాస్టిక్ పట్టాలు కప్పడం. తిరిగి ఎండ తీయటం వంటి తంటాలు పడ్డారు. వారం పది రోజుల పాటు సెంటర్లో వడ్లు ఆర బెట్టేందుకు ఖర్చులు మోపడు అయ్యాయని మునగాలకు చెం దిన రైతులు తెలిపారు.

ఈ వానాకాలంలో 4 పీఏసీఎస్‌ల ద్వారా ఐదు సెంటర్లు, మూడు ఐకెపిల ద్వారా ధాన్యం సేకరణ చేపట్టారు. మొత్తం 8సెంటర్లు ఏర్పాటు చేయగా 5 సెంటర్లలలో మాత్రం కొనుగోలు జరిగాయి. మునగాల పీఏసీఎస్ ద్వారా 10వేల 303క్వింటాల ధాన్యం. తాడువాయి పీఏసీఎస్ ద్వారా 2 వేల 388 క్వింటాల ధాన్యం సేకరించగా మునగాల ఐకెపి ద్వారా 6వేల 500 క్వింటాలు, నర్సింహుల గూడెంలో 5వేల 200, నేలమర్రిలో 6వందల క్వింటాల సన్నరకం ధాన్యం కొనుగోళ్ల జరిగాయి. మండలంలో ప్రభుత్వ కొనుగోలు సెంటర్లకు ధాన్యం అమ్ముకున్న అనేక మంది రైతులకు ఇంకా బోనస్ అందలేదనే చెప్పుకుంటున్నారు. బోనస్ రాని రైతులకు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు.

**మూడు నెలలైనా బోనస్ పడలె: గడ్డం వినోద్ (రైతు)**



ధాన్యం అమ్మి మూడు నెలలు అ యింది.ఇంత వరకు బోనస్ డ బ్బులు రాలేదు.బోనస్ వస్తుందని కొనుగోలు సెంటర్లలో మూడెకరాల ధాన్యం అమ్మాను.ఇంత వరకు అతి గతి లేదు.వెంటనే బోనస్ అందించాలి.

**బోనస్ కోసం ఎదురు చూస్తున్న: గడ్డం గురుమూర్తి (రైతు)**



బోనస్ పైసల కోసం ఎదురు చూస్తున్నా. బోనస్ వస్తుందనే ఆశతో కొనుగోలు సెంటర్లో అమ్మాను. సెంటర్లో అమ్మితే అదనపు ఖర్చులు అయ్యాయి. వెంటనే బోనస పైసలు ఇవ్వాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | మార్చి 07, 2025 | www.navatelangana.com



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సేవలు మరువలేనివి



నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన గంధమల్ల భవాని అనే విద్యార్థినికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉన్నత విద్య అభ్యసించడం కోసం రెండు సంవత్సరాల క్రితం ఆర్థిక సహాయం అందజేయగా ఆ విద్యార్థిని లండన్‌లో మాస్టర్ ఎంబిఏ పూర్తి చేసుకొని గురువారం యాదగిరిగుట్టలో బీర్ల అయిలయ్యని మర్యాదపూర్వకంగా కలిసి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## భువనగిరి పట్టణంలో పోరు యాత్ర



నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని సింగన్నగూడెంలో 7 సర్వే నెంబర్లు 105 మందికి పట్టా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి 15 సంవత్సరాలు దాటిన నేటి వరకు లబ్దిదారులకు భూమిని చూపలేదని వెంటనే చూపెట్టాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పాదయాత్రలో పట్టణంలో 9వ వార్డులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాయ కృష్ణ మాట్లాడారు. పట్టణంలో వేలాదిమంది నిరుపేదలు కిరాయి ఇండ్లలో ఉంటున్నారని తెలిపారు. ఎన్నికల నుండి కాంగ్రెస్ పార్టీ ఇల్లు లేని నిరుపేదలకు స్థలం ఇచ్చి ఐదు లక్షలతో ఇల్లు నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీ నీటి మీద రాతలుగా మారింది అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తెల్లబిదారులకు కేటాయించాలన్నారు. లేనియెడల తహసీల్దార్ కార్యాలయాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి దిబ్బంధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి చింతల శివ, బొంతల నరసింహ, రాములు, అండాలు పాల్గొన్నారు.

# కరువు కోరల్లో.. మునుగోడు

- 20 ఏండ్లు గడుస్తున్నా.. ప్రతిపాదిత ప్రాజెక్టుల్లో లేని పురోగతి
- సాగునీటి కోసం రైతులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ప్రణాళికలు మారినా పాలకులు మారినా మునుగోడు నియోజకవర్గ ప్రజల బతుకు మారడం లేదు.ఎట్లాంటి సాగునీటి వనరులు లేని మునుగోడు నియోజక వర్గ ప్రజలు, రైతులు దశాబ్ద కాలంగా కరువు కూరల్లో చిక్కుకొని అల్లాడుతున్నారు. వర్ష ఆధారితంగా పంటలు సాగు చేసి అతివృష్టి, అనావృష్టి బారికి గురవుతూనే ఉన్నారు. సాగునీటి సమస్య ఈ ప్రాంత ప్రజలకు జీవన్మరణ సమస్యగా మిగిలిపోయింది. 1967లో ఏర్పాటు చేసిన మునుగోడు నియోజకవర్గంకు గోదావరి, కృష్ణ, మూసి నదుల నుంచి సాగునీటి వసతి కల్పించే అవకాశాలు ఉన్నా పాలకులు, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం మూలంగానే నేటికీ మునుగోడు ప్రజలు కరువు కోరల్లో కొట్టుమిట్టాడుతోంది.



ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన ప్రతిపాదిత ప్రాజెక్టులు ఎన్నికల హామీలుగానే మిగిలిపోతున్నాయి. మునుగోడు నియోజకవర్గ రైతాంగానికి గోదావరి,కృష్ణ,మూసి నీళ్ల తీసుకువచ్చే అవకాశాలు ఉన్నా పాలకులు పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.గోదావరి జలాలను ప్రాణహిత ప్రాజెక్టుపై ఎల్లంపల్లి ద్వారా లిఫ్ట్ చేసినట్లయితే మెదక్ జిల్లాలోని షామీర్పేట కాలువ ద్వారా మునుగోడు నియోజక వర్గానికి గోదావరి జలాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. శ్రీశైలం సొరంగ మార్గం నుండి చందంపేట మండలం నక్కలగండి నీరును దిండి ప్రాజెక్టును లిఫ్ట్ చేసినట్లయితే అక్కడ నుండి కృష్ణా నీరు మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడెం, నారాయణపురం, నాంపల్లి, చండూరు, మునుగోడు, గట్టుపల్ మండలాలకు సాగునీర సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పొడిగించినట్లయితే ఆ నీటిని మునుగోడు నియోజకవర్గానికి అందించే అవకాశాలు ఉన్నాయి.రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం బాచారం నుండి మీ మూసి నీటిని కాలువల ద్వారా మళ్లించడం ద్వారా చౌటుప్పల్, నారాయణపురం, మునుగోడు చండూరు మండలాల్లోని చెరువులో నింపచని నీటిపారుదల శాఖ అధికారులు గతంలోనే తేల్చి చెప్పారంటున్నారు.



2007లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీశైలం సొరంగ మార్గ ద్వారా వచ్చే నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా డిండి ప్రాజెక్టు నింపి అక్కడ నుంచి మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగు, తాగు నీరు అందించేందుకు జీవో నెం.159 సర్వే కోసం రూ.12 కోట్ల కేటాయించారు. జూరాల-పాకాల ప్రాజెక్టు ద్వారా మునుగోడుకు సాగు తాగునీరు అందిస్తామంటూ 2014లో జీవో నెం.70 ని తీసుకొచ్చి సర్వే కోసం రూ.3.30 కోట్ల కేటాయించారు. మునుగోడు కు నీళ్ల తీసుకురావడం కాంగ్రెస్ వల్ల కాలేదని కట్టమీద కూర్చి వేసుకుని కూర్చుని ప్రాజెక్టు పూర్తి చేయిస్తానని ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అన్నారు.కెసి ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎస్ఎల్బిసి ద్వారా డిండికి నీళ్ల రావని మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాజెక్టులకు నీళ్ల వస్తాయంటూ 2016లో జీవో నెం.81 ని తీసుకొచ్చారు. రూ.6 కోట్లు సర్వే కోసం కేటాయించారు. అదే టిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి పథకం నుండి చర్ల గూడెం రిజర్వాయర్ కు నీళ్ల తెస్తామంటూ సర్వే పనుల్లో స్పష్టత లేదంటూ ఉల్వారా ఎదుల్ల నుంచి నీళ్ల వస్తాయంటూ అదే జీవోకు అనుసంధానంగా మరో జీవో నెం.86 ను తీసుకొచ్చింది. రెండు దఫాలుగా పాలించిన కాంగ్రెస్,బిఆర్ఎస్ మునుగోడు కు నిళ్లను తీసుకురావడంలో, ఎక్కడ నుంచి నీళ్ల వస్తాయనే విషయం తేల్చడంలో విఫలమైంది.ప్రస్తుతం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు ఎదుర్ల రిజర్వాయర్ నుంచి నీళ్ల వస్తాయన్న విషయాన్ని మాత్రం తేల్చగలిగింది. నిధుల కేటాయింపుల్లో గానీ యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టడంలో గానీ గత ప్రభుత్వాల మాదిరిగానే వ్యవహరిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 20 ఏండ్లుగా మునుగోడు సాగునీటి ప్రాజెక్టులు సాగుతూనే ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయినా నారాయణపురం,చౌటుప్పల్ మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు వచ్చే అవకాశాలు లేవంటున్నారు.

చర్లగూడెం ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా వచ్చే కాలువ మేలచెరువు, తంగడపల్లి చెరువుకు దిగువ భాగంలో ఉండడం వల్ల ఆ చెరువుల్లోకి నీళ్ల వచ్చే అవకాశాలు లేవు. రాచకొండలో ఎత్తిపోతల పథకం నిర్మిస్తే తప్ప నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు వచ్చే అవకాశం లేదంటున్నారు. గతంలో రూపొందించబడిన డిపిఆర్‌లో రాచకొండ ఎత్తిపోతల పథకం లేదంటున్నారు. అందకని చౌటుప్పల్, నారాయణపురం మండల ఉత్తరభాగం లోని కొన్ని గ్రామాలకు చెందిన రైతులు మూసి జలాల సాధన కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాంత రైతాంగం గోడు అర్థం కాని కొందరు మూసి జలాల వద్ద కృష్ణా జలాలే ముద్దు అంటున్నారు. మూసి జలాలు కావాలనుకుంటున్నా ఇప్పటికీ ఇప్పుడు అవి వచ్చే పరిస్థితి లేదు. మూసీ అయినా, కృష్ణ అయినా ఇవ్వాల్సింది ప్రభుత్వమే కదా.. ఈ ప్రాంత ప్రజలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా పాలకుల నిర్లక్ష్యపు విధానాలపై విమర్శలు చేయాలి. 20 ఏళ్లకుపై గా ఏ జలాలు లేక ఎండుతున్న రైతు పంటల రక్షణ కోసం గుడ్డి కంటే మెల్లా మంచిదేగా అని రైతులనుకుంటున్నారు.ఇందులో రైతుల తప్పేముంది. రాజకీయాలను పక్కనబెట్టి ఈ ప్రాంత సాగునీళ్ల కోసం పోరాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని రైతుల కోరుతున్నారు.

## మహిళలు స్వేచ్ఛ, సమానత్వం కోసం ఉద్యమించాలి



- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మహిళలు స్వేచ్ఛ, సమానత్వం కోసం ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో పగిళ్ల లావణ్య అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సులో ఆమె మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మతోన్మాద విధానాలను వేగవంతం చేస్తుందని అన్నారు. శ్రమ చేసే మహిళలను గౌరవించడం లేదని మహిళా హక్కులు మానవ హక్కుల లో భాగమే కానీ బిజెపి ప్రభుత్వం మహిళల హక్కులను అరిస్తుందని పోరాడి సాధించుకున్న శ్రామిక మహిళ చట్టాలను రద్దుచేసి పారిశ్రామిక లాభాల కోసం కోడులు తెచ్చిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింసలు బాగా పెరిగాయని మహిళలకు సమాన పనికి సమాన వేతనం, హింసను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దేశంలో మహిళలు అభద్రత తో జీవిస్తున్నారని మతోన్మాదం మత్తులో చెలరేగిపోతునాదని మహిళలు సంఘటితమై ప్రతిఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు అందెల జ్యోతి, బంధారపు నిర్మల, అబ్బావతి లక్ష్మి పన్నీరు విజయ, కందాడి రాములమ్మ, బందెల జయమ్మ, బందారపు సమంత, కొంత నిర్మల, నడికుడి మంజుల, అందెల బాలమని తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవ తెలంగాణ-అడ్డగూడూరు



మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి సహకారంతో వారి సొంత మంచినీటి బోరుని సైతం గ్రామస్థులకు త్రాగునీటి సమస్య ఉండొద్దు అనే సంకల్పంతో గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ప్లాంట్‌ను బీఆర్ఎస్ అడ్డగూడూరు మండల అధ్యక్షులు కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. కార్డు సిస్టం ద్వారా నీటిని వినియోగించుకోవాలని గ్రామస్తుల కోసం సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅడ్డగూడూరు మండల మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మండల బీఆర్ఎస్ నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోట కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు తోట భాస్కర్ రెడ్డి, మందుల కిరణ్, గ్రామస్తులు కొమ్మిడి కృష్ణారెడ్డి, కుకుట్ల రాజు, గుర్రం శ్రీనివాస్, తోట నర్సిరెడ్డి, తోట మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు తోట నవీన్ కుమార్, కోడల రజనీకాంత్ పాల్గొన్నారు.

## నర్సరీల నిర్వహణపై శిక్షణ

నవతెలంగాణ-రామన్నపేట

నర్సరీల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వన సేవకులకు గురువారం ఓరింటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో భూక్య యాకోబు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నర్సరీ మొక్కలకు నీరు పెట్టడం, నర్సరీలలో కలుపుతీత, నారుమడి ప్రైమరీ బెడ్ ఏర్పాటు చేసుకుంటు, జీవామృతం తయారు చేయుట తదితర అంశములపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాజ్యానాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రశాంతి, ఎంపీ ఓ రహూఫ్, ఏపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గుడి నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మోటకొండూరు



మండలంలోని తేర్యాల గ్రామంలో బీరప్ప గుడి కురుమ సంఘం అధ్వర్యంలో కుల దైవమైన బీరప్ప, అక్క మహంకాళి, బుగ్గ పోశమ్మ నూతన దేవాలయాల నిర్మాణానికి పెద్ద కుర్మ మంత్రి పెద్దోల్ల యాదయ్య ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి-మంత్రి సంజీవ, ఉపాధ్యక్షులు-రేగు శ్రీహరి, కార్యదర్శి-మంత్రి శ్రీను, కోశాధికారి-బండ పాండరి, సభ్యులు- మంత్రి సిద్దయ్య, మంత్రి నడిపొల్ల యాదయ్య చిన్నం శ్రీశైలం, మంత్రి గణేశ్, మోటే ఐలయ్యబీ మరియు మరాఠి మల్లయ్య, మంత్రి సత్యనారాయణ, మంత్రి శ్రీశైలం, మంత్రి ఉప్పలయ్య, దయ్యాల జగన్నాథం, మంత్రి కృష్ణమూర్తి, మంత్రి పాండు, మంత్రి సోములు, కంచర్ల శ్రీకాంత్, రేగు పరుషరాములు, మంత్రి సతీష్,శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం ఛైర్మన్‌గా రామేశ్వరం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామ చేనేత సహకార సంఘం పాలకవర్గాన్ని పునరుద్దరిస్తూ ఆ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చేనేత జౌళి శాఖ ఏడీ పద్మ పదవి బాధ్యతలను ఇస్తూ ఉత్తర్వులు అందజేయడంతో ఆ శాఖ డీఓ శ్రీనివాస్ ఛైర్మన్‌గా అప్పం రామేశ్వరంకు బాధ్యతలను అప్పగించారు. నేటి నుంచి చేనేత సహకార సంఘానికి పూర్తి కార్యవర్గం పనిచేస్తుందని అధికారులు తెలిపారు. ఉపాధ్యక్షురాలు రాపోలులక్ష్మమ్మ, కార్యదర్శి జెల్లా లక్ష్మీనారాయణ, కోశాధికారి ఏలే నరసింహ, గుండు రాజు, రాపోలు పాపయ్య, రాపోలు రమేష్, సంగిశెట్టి వెంకటమ్మ గారు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రామేశ్వరం ఇతర పాలకవర్గానికి మాజీ ఎంపీటీసీలు రాపోలు నరసింహ, పున్న వెంకటేశం, చౌటుప్పల చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు గోషిక చక్రపాణి, మాజీ కార్యదర్శి రాపోలు స్వామి, పున్న రామ లక్ష్మయ్య పున్న వెంకటేశం, అప్పం శ్రీనివాస్, రాపోలు విశ్వనాథం, మిర్యాల రామలింగం, పున్న వేణు, మూడు దొడ్ల బిక్షపతి, కొంగరి బాలరాజు, సంగిశెట్టి గణేష్, జిల్లా శ్రీరాములు, దోర్నాల శ్రీరాములు, అప్పం గోయల, పద్మశాలి ముఖ్య నాయకులు, చేనేత వృత్తిదారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.



## 'స్టూడెంట్ మిత్ర' ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆర్ఎస్‌కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డా.ర్యాకల శ్రీనివాస్ సౌజన్యంతో ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం 'స్టూడెంట్ మిత్ర (కెరియర్ గైడెన్స్ బుక్లెట్)' అనే ఒక పుస్తకాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తిచేసిన వెంటనే ఉన్నత చదువుల కొరకు, ప్రతి విషయాన్ని క్లుప్తంగా బుక్లెట్లో పొందుపరిచిందని తెలిపారు. మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వారందరికీ ఈ బుక్లెట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ రంగరాజన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి లావణ్య ఆర్ఎస్‌కే ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమీక్షా సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి ఆధ్వర్యంలో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు తగు సూచనలు చేసినారు ఉద్యోగులు సమయపాలన పాటించాలని కోరారు. గ్రంథాలయాలు ఉదయం సాయంత్రం పనివేళలో తెరిచి ఉండవలెనని తెలిపినారు స్థానిక గ్రామపంచాయతీల నుండి గ్రంథాలయ సెస్సు వసూలుకు కృషి చేయవలెనని తెలిపారు. గ్రంథాలయాలలో నూతన సభ్యులను చేర్పించవలెనని తెలిపారు. త్వరలో మోత్కూరు, బొమ్మలరామారం శాఖ గ్రంథాలయాలకు నూతన ఫర్నిచర్ కొనుగోలు చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెడతామని తెలిపారు. రీడర్స్ కోరిన పుస్తకాలను కొనుగోలు చేయుటకు ప్రతి గ్రంథాలయములో ఆన్ డిమాండ్ రిజిస్టర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రంథాలయాల పరిసరాలను గ్రంథాలయం లోపల పరిశుభ్రంగా ఉంచవలనని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ జిల్లాలోని వివిధ మండలాలలోని శాఖ గ్రంథాలయాలలో పనిచేయుచున్న గ్రంథా పాలకులు పార్ట్ టైం వర్కర్స్. పార్ట్ టైం స్వీపర్స్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు అసంపూర్తిగా ఉన్న డ్రయినేజీ మురుగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ గురువారం బీజేపీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మురుగునీటి ప్రదేశాన్ని ఆ పార్టీ నాయకులు సందర్శించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ మురుగునీరు ఉండడంతో వాహనదారులు, పాదచారులకు దుర్గంద వాసన రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు అనేకమార్లు విన్నవించినా ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. సమస్యలు పరిష్కరించని యెడల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు దూడల బిక్షంగౌడ్, మండల, మున్సిపల్ నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కడారి కల్పన, కైరంకొండ అశోక్, బత్తుల జంగయ్యగౌడ్, ముత్యాల భూపాల్‌రెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, ఉడుగు వెంకటేశంగౌడ్, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, కడారి అయిలయ్య, బాతరాజు లింగస్వామి, తేలుకుంట్ల శ్రీధర్, ధనుంజయ, గణేశ్, సన్నీ పాల్గొన్నారు.

## 11న పాల రైతుల మహాధర్నా

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

నవ తెలంగాణ-రామన్నపేట



పాల రైతుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 11న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద రైతులు, నాయకులతో కలిసి మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ డెయిరీ, విజయ డెయిరీలో పెండింగ్ ఉన్న రూ.85కోట్ల పాల బిల్లులను వెంటనే విడుదల చేసి మదర్ డెయిరీ ఆస్తులను కాపాడాలని ఆయన కోరారు. మదర్ డెయిరీ పరిధిలోని రైతులకు సుమారు రూ.25 కోట్లు పెండింగ్‌లో ఉండగా రూ.34 కోట్ల అప్పుల్లో కూరుకుపోయి ఉందని అన్నారు. నష్టాలను అధిగమించడానికి సంస్థ ఆస్తులను విక్రయించాలని మదర్ డెయిరీ పాలకవర్గం ప్రయత్నించడం సరికాదని అన్నారు. విజయ డెయిరీ పరిధిలో రైతులకు మూడు బిల్లులు సుమారు 60 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ రెండు డైరీల పరిధిలో 85 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు. వెంటనే చెల్లించి పాల రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించడం, విదేశాల నుండి పాలను, పాలపొడిని దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 11న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రాజకీయాలకతీతంగా రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిన ఆనంద్, పులిబిక్షం, బల్గూరి అంజయ్య బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, బండ జగన్మోహన్ రెడ్డి శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్, బూడిద బిక్షం, కొంగరి నరసింహ, గోగు లింగస్వామి, సాగర్ల శేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పిలాయిపల్లి కాలువ ద్వారా నీటిని నింపాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

సీపీఐ(ఎం) పోరుబాట యాత్రలో భాగంగా గురువారం పిలాయిపల్లి కాలువను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మందో ల్లగూడెం గ్రామానికి పిల్లాయిపల్లి కాలువల ద్వారా గొలుసు కట్టు కాల్వలైన వహోళ్లకుంట నుండి ఎర్రగుంట బీరప్పకుంట సింగరా చెరువులోని మూడు కిలోమీటర్ల పరిధిలోని చెరువులను నింపినట్లైతే సింగరాచేరు తూర్పుగూడెం మందోల్లగూడెం నేలపట్ల కుంట్లగూడెం గ్రామాలలో దాదాపు 1500 ఎకరాలకు సాగునీరు అందుతుందని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మందోళ్లగూడెం ఉమ్మడి గ్రామ శాఖ కార్యదర్శి కొండే శ్రీశైలం మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం శాఖా కార్యదర్శులు సప్పిడి రాఘవరెడ్డి ఇట్టబోయిన శేఖర్ సప్పిడి లక్ష్మారెడ్డి పాపగళ్ళ శంకరయ్య కూరెళ్ళ నర్సిరెడ్డి నూనె కుమారస్వామి పోచంపల్లి నర్సిరెడ్డి యాట వెంకటేశం మంద దశరత రెడ్డి వలిగొండ కిషన్ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

నవతెలంగాణ-ఆలేరుటౌను



నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి, అన్న వెలుగల పాపయ్య, పద్మ కూతురు వేలుగల ఉమారాణి వివాహము, స్వర్గీయ రవికుమార్, అరుణ దంపతుల కుమారుడు, అభిషేక్‌తో గురువారం దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో గురువారం ఎలుగల కుమారస్వామి, స్వర్ణలత దంపతులు వేదమంత్రోచ్చారణ మధ్య, డబ్బు చప్పులతో అంగరంగ వైభవంగా కన్యాదానం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు, బూడిద బిక్షమయ్య గౌడ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్, గొంగిడి మహేందర్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ హెడ్ ఆఫీస్ డిసిపి వేలుగల ఉమేందర్ దంపతులు, ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రీజియన్ మేనేజర్ మట్టయ్య, ఏడీవీటీ ఇన్‌చార్జిలు షరీఫ్, వెంకటేష్, ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఎంపీపీ గంధమల అశోక్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మంగన నరసింహులు, మండల కార్యదర్శి దుంపటి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు పిక్క గణేష్,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్,మాజీ ఆర్టిఏ డైరెక్టర్ పంతం కృష్ణ, ప్రేమ సేవా సమాధానం డైరెక్టర్ ఎండి కురుషీద్ భాష, చింతకింది వెంకటేష్, పి మాధవరెడ్డి ప్రీమియర్ ఎక్స్ ప్లోజ్ కార్మిక సంఘం నాయకులు, సీపీఐ(ఎం), బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, అనుబంధ సంఘాల ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం అఖిల భారత పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని రఘునాథపురం గ్రామానికి చెందిన, తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ అన్నారు. గురువారం రఘునాథపురంలో పద్మశాలి యువ నాయకుల ఆధ్వర్యంలో పద్మశాలి మహాసభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 103 సంవత్సరాల చరిత్ర గల అఖిలభారత పద్మశాలి సంఘం చరిత్రలో మరో మైలురాయి, 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ అదేవిధంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి ఎనిమిదవ మహాసభ ఈనెల 9వ తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే 17వ, అఖిలభారత పద్మశాలి మహాసభ మరియు 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు దేశ నలుమూలల నుంచి మరమగ్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, వారి మంత్రి వర్గం హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువ నాయకులు బల్ల సుదర్శన్, కటకం గణేష్ , బల్ల గణేష్, బల్ల రాజు, చిప్ప సుదర్శన్, కటకం పృథ్వి, గోలి కిరణ్ కుమార్, వనం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మార్చి 07, 2025 | www.navatelangana.com

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ శంకుస్థాపనతో సరి

- పనులు ప్రారంభించేదెప్పుడు మరి
- ఐదు నెలలవుతున్నా తట్ట మట్టి ఎత్తలేదు
- ఇంకా స్థల నిర్ణయం కూడా జరగలే

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పేద, మధ్య తరగతి విద్యార్థులకు5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో భవన నిర్మాణం కోసం రూ.100 కోట్లతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భా గంగా గత ఏడాది అక్టోబర్ 14న దసరా కంటే ముందు రోజు నియోజవర్గానికి ఒక పాఠశాల చొప్పున మంజూరు చేశారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో నల్లగొండ జిల్లా కేంద్రంతో పాటు మునుగోడు, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం లో తిరుమలగిరి, హుజూర్నగర్ నియోజకవర్గంలో గడ్డిపల్లిలో భవన నిర్మాణాల కోసం శంకుస్థాపనలు అట్టహాసంగా చేశారు. మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా పలు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసి ప్రతీ అ సెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియ ల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఇప్పటికే మొదటి విడత కింద రా ష్ట్రంలో 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ప్రభుత్వం శంకు స్థాపన చేశారు, రెండో విడత కింద రాష్ట్ర వ్యా ప్తంగా 26 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నారు.



**స్థల సేకరణకు కసరత్తులు..**

నల్లగొండజిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ నేటి వరకు పనులు ప్రారంభించలేదు. ఐదు నెలలవుతున్న తట్ట మట్టి ఎత్తలేదుఅదేవిధంగా తుంగతుర్తి ,హుజూర్నగర్ నియోజకవర్గాల్లో శంకుస్థాపన లకు పరిమితమైంది. మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు గ్రామానికి సమీపాన ఉన్న కల్వకుంట్ల గ్రామంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి ఈ గ్రామం అనుకూలంగా లేదని మునుగోడులో భవనం నిర్మించాలని పునరాలోచన చేసి మునుగోడు మండల కేంద్రంలో స్థల సేకరణకు కసరత్తులు మొదలుపెట్టారు. ఇంకా నకరేకల్ నియోజకవర్గంలో దేవరకొండ మిర్యాలగూడ భువనగిరి ఆలేరు జనగాం కోదాడ నియోజకవర్గాల్లో ఇంకా స్థల సేకరణ జరగలేదు.

**లక్ష్యం... అంతర్జాతీయ స్థాయిలో**

ప్రస్తుతం జిల్లాలో చాలా గురుకులాలకు శాశ్వత భవ నాలు లేవు. సగానికి పైగా గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. పక్కా భవనం లేనప్పుడు బోధన, అభ్యసన కార్యక్రమాల అమలు ఇబ్బందికరంగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు ఒకే గొడుగు కిందకు తెచ్చి చదువు చెప్పించే లక్ష్యంతో సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మిస్తోంది. సుమారు 20 నుంచి 25 ఎకరాల్లో అంర్జాతీయ ప్రమాణాలతో భవనం నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేశారు.. స్థానిక వా తావరణ పరిస్థితులకు అనుగుణంగా స్కూల్ నిర్మాణం జరుపనున్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించే ప్రాంతం లో సుమారు పాతికేళ్ల క్రితం నుంచి అక్కడి ఉష్ణోగ్రత లు, వర్షాపాతం, చలి, వేడి గాలుల తీవ్రత తదితర వా తావరణ అంశాలను పరిశీలించి నిర్మించనున్నారు. విద్యా ర్థులకే కాకుండా బోధన, బోధనేత సిబ్బందికి అక్కడే క్వార్టర్స్ నిర్మించనున్నారు.

**ఒక్కొక్క పాఠశాలలో 2,560 మంది**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలన్నీ ఒకే ప్రాంగణంలోకి వస్తాయి. అయిదో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు విద్యార్థులుంటారు. ఈ స్కూల్ లో ఇంటర్నేషనల్ స్టాండర్స్‌తో ఇంగ్లీష్ మీడియం 12వ తరగతి వరకు బోధన అందించనున్నారు. రాష్ట్ర ప్రభు త్వం నిర్మించనున్న రెసిడెన్షియల్ స్కూల్‌లో సుమారు 2,560 మంది విద్యార్థులకు బోధన అందించే అవకాశం ఉంది. ఈ పాఠశాలల్లో వేర్వేరు బ్లాక్‌లు ఉండనున్నాయి. ప్రతీ స్కూల్‌లో 30 మంది చొప్పున 120 మంది ఉపా ధ్యాయులు పనిచేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు.. లైబ్రరీలో సుమారు 5 వేల పుస్తకాలు, 60 కంప్యూటర్లు ఉండనున్నాయి. అన్ని తరగతుల్లో డిజిటల్ బోర్డుల ద్వారా విద్యాబోధనలు చే యనున్నారు. ప్రతీ డార్మింటరీ గదిలో 10 బెడ్లు, రెండు బాత్ రూమ్‌లు ఉండే విదంగా ప్రణాళికలు రూపొందిం చారు. ఈ పాఠశాలలో చదువుల పేరిట ఒత్తిడి సృష్టించే వాతావరణం కాకుండా క్రీడలు, వినోదం వంటివి కూడా విద్యార్థులకు అందించాలని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

**అత్యాధునిక విద్యా ప్రమాణాలతో..**

విద్యా ప్రమాణాలను మెరుగు పరచడం, పరిసరాల అవసరాలకు అనుగుణం గా యువ గ్రాడ్యుయేట్‌లు, నిరు ద్యోగుల నైపుణ్యాన్ని పెంపొందించే విదంగా అ త్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో వి ద్యార్థులకు బోధన చేసే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. కార్పొరేట్ స్థాయి విద్యా బోధనలు అందించనున్నారు. అత్యాధునిక వసతులతో స్కూల్‌ను నిర్మించ నున్నారు. ఇంటి గ్రేటెడ్ క్యాంపస్‌లో తరగతి గదులు, డార్మెంటరీలు, ల్యాబరోట రీలే కాకుండా ఇండో స్పోర్ట్స్, క్రికెట్, ఫుట్ బాల్ మైదానాలు, బాస్కెట్ బాల్ మైదానం, అవు ట్‌డోర్ జిమ్, థియేటర్ వంటి సౌకర్యాలను కల్పించనున్నారు

## పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-రాజాపేట



వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్‌లు సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. అక్కడ ఉన్న పేషెంట్లను పలకరిస్తూ వసతులు ఎలా ఉన్నాయని పేషెంట్లు అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్పిటల్ లో సానిటేషన్ ,స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీఓను ఆదేశించారు. ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని డబ్బులు వృధా చేసుకోకుండా వినియోగించుకోవాలన్నారు. తదుపరి కమలమ్మ అనే ప్రెగ్నెంట్ లేడీ రాజాపేట ఆసుపత్రి నుండి జిల్లా ఆసుపత్రి కి పంపిస్తే అక్కడ సిబ్బంది, వచ్చిన పేషెంట్ పై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు. ఏదేని సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న విద్యార్థులు ఈ 15 రోజుల్లో మరింత కష్టపడితే తప్పకుండా ఉత్తీర్ణులవుతారని ప్రీఫైనల్ పరీక్షలు ఎలా వ్రాస్తున్నారని ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు , విద్యార్థులు రాస్తున్న పరీక్షలను స్వయంగా పరిశీలించి విద్యార్థులు వ్రాసిన తప్పులను సరిదిద్ది అర్థమయ్యేలా చెప్పడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు.పదవ తరగతి అనేది చదువులో మొదటి మెట్టు అన్నారు. తదుపరి ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుని లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ తరగతులు నిర్వహించి , గణితం , ఫిజిక్స్ సబ్జెక్టుల పై ఎక్కువ శ్రద్ధ పెట్టేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంచే విధంగా చూడాలన్నారు. పరీక్షలు దగ్గరకు వస్తున్నందున విద్యార్థులు పరీక్షలకు ముందు ఒకటికి రెండు సార్లు చదివి వ్రాస్తూ ప్రాక్టీస్ చేయాలని, మంచి మార్కులు సాధించి తలిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం బొందుగుల మండలంలోని పల్లె దావఖానను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరు, ఓ.పి రిజిస్టర్ లను పరిశీలించి, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మానస ఎంఎల్‌హెచ్‌పీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థిక సాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గురువారం, కాశపాక అండాలు ఉప్పలయ్య కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ వార్డ్ సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్ ఆశీర్వదించారు. కళ్లెం విజయ జహంగీర్ గౌడ్ తమ సొంత నిధులతో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఎసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ కో ఆప్షన్ ఎండి యాకూబ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి యాకుబ్ అలీ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంచు బాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సగ్గు కృష్ణస్వామి, ఉప్పునూతల రాజశేఖర్, చల్లూరి నాగరాజు, కృష్ణ పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గురువారం, వాకిటి మైసయ్య కుమారుని వివాహ వేడుకలో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జాంగిర్ గౌడ్ పాల్గొని, నూతన వధువుడు వధువుని ఆశీర్వదించారు. కళ్లెం విజయ జాంగిర్ గౌడ్ గారు తమ సొంత నిధులతో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పిఎసిఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ యాకూబ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మండల మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్ అలీ, కబీర్, చల్లూరు నాగరాజు, దొంతి నాగరాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వాకిటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన బిక్షమయ్య

నవతెలంగాణ-ఆలేరు



రిపోర్టర్ ఎలుగల కుమారస్వామి స్వర్ణలత దంపతులు, గురువారం దొంతిరి సోమిరెడ్డి ఆధ్వర్యంలో సోదరుడు ఎలుగల పాపయ్య పద్మ పుణ్య దాంపతుల ద్వితీయ పుత్రిక ఉమారాణి కల్యాణం కుమారస్వామి స్వర్ణలతా దంపతులు కన్యాదానం నిర్వహించగా, ఆలేరు మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వివిధ బిక్షమయ్యగౌడ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోవర్ధనగిరి దారిగా లక్ష్మీ నరసింహుడు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం లక్ష్మీనరసింహస్వామి గోవర్ధనగిరి అలంకార సేవలో తిరిగి వీధుల్లో ఊరేగారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా నిత్య ఆరాధన అనంతరం రాత్రి 7 గంటలకు సింహ వాహన సేవలో అలంకరించి తిరువీధుల్లో ఆలయ ప్రధాన అర్చకులు అర్చక బృందం ఊరేగింపు వేడుక నిర్వహించారు . ఉత్సవాలలో భాగంగా ధార్మిక సాహిత్య సంగీత మహాసభలో అత్యంత ఉత్సాహ భరితంగా కొనసాగుతున్నాయి సాయంత్రం 6 గంటలకు 9 గంటలకు ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ తో అన్నమాచార్య సంకీర్తన విభావరి భక్తులను అలరించింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత ముఖ్య వేడుకల్లో భాగంగా శుక్రవారం ఎదుర్కోలు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.

## జెడ్పీహెచ్ఎస్‌కు ఆర్థిక సహకారం

నవతెలంగాణ-నేరేడుచర్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, పెంచికల్ దిన్నె గ్రామ వాస్తవ్యులు నిమ్మల పాండురంగయ్య తన అర్ధాంగి అయిన కీర్తిశేషులు నిమ్మల.ఝాన్సీలక్ష్మి జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికలదిన్నె కు 10,016 రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు పాండురంగయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అందరూ కలిసి అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి . రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, కె.ఆర్. శ్యాంసుందర్రావు, కె.యాదయ్య ఎస్.అనిల్ కుమార్, డి.ఏసు పాదం, బి.లింగయ్య పాల్గొన్నారు.

## నెమ్మికల్ ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను గురువారం సూర్యాపేట ఆర్ డి ఓ వేణు మాధవ్ రావు తనిఖీ చేశారు. వీరి వెంట తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఆర్ ఐ ప్రదీప్ రెడ్డి, ఎగ్జామ్ చీఫ్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## కేసుల ఛేదనలో డాగ్స్‌కు ఒక ప్రత్యేక స్థానం

- జిల్లా పోలీసుకు రెండు నూతన డాగ్స్
- డాగ్ షెల్టర్ రూమ్స్ ప్రారంభించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట



పోలీస్ శాఖలో విధుల నిర్వహణ, కేసుల చేదనలో డాగ్స్ (జాగిలం) కు ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.జిల్లా పోలీస్ శాఖకు నూతనంగా ట్రాకర్ లూసీ, ఎక్స్-ప్లోజీవ్ బ్రూనో అనే రెండు డాగ్స్ ను కేటాయించిన సందర్భంగా గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్మించిన డాగ్ షెల్టర్ గదులను ఆయన ప్రారంభించారు. ముందుగా ఎస్పీకి ట్రాకర్ డాగ్ లూసీ పూలబుకే తో స్వాగతం తెలిపింది. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ చాలా కేసుల్లో నేరస్తులను పసిగట్టుటలో డాగ్స్ బాగా పని చేశాయని పేర్కొన్నారు.హంటర్, ట్రాకర్, నార్కోటిక్, ఎక్స్ ప్లోజీవ్ ఇలా 6 విభాగాల్లో శిక్షణ పొందిన డాగ్స్ మనకు ఉన్నాయన్నారు. ఇప్పుడు కొత్తగా ట్రాకర్ డాగ్ (పేరు లూసీ) ఇది నేర స్థలంలో లభించే ఆధారాలతో నేరస్తులను గుర్తిస్తుందని తెలిపారు.మరో డాగ్ ఎక్స్ ప్లోజీవ్ ( బ్రూనో) ఇది పేలుడు సామాగ్రిని గుర్తిస్తుందన్నారు. బాగా విధులు నిర్వర్తించాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందిని ఆదేశించారు. డాగ్ శిక్షణలో ప్రతిభ చూపిన డాగ్ స్క్వాడ్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి,ఎ ఆర్ డిఎస్పీ నరసింహ చారి,అర్ఐ లు నారాయణ రాజు, నరసింహ, డాగ్ స్క్వాడ్ ఆర్ యస్సై రాజశేఖర్,ఆర్ ఎస్ఐ లు సురేష్, అశోక్, అశోక్, రెహమాన్, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యుత్ దుర్వినియోగం

- విద్యుత్ కారు రీఛార్జింగ్‌కు పాఠశాల కరెంటు

నవతెలంగాణ-రామన్నపేట



కవితకు కాదేది అనర్హం అని ఒక కవి అన్నట్లు... సత్కరించడానికి కాదేది అనర్హమని చెప్పొచ్చు... రామన్నపేట మండలం కేంద్రంలోని సిపిఎస్ పాఠశాలలో గురువారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు తమ ఎలక్ట్రిక్ కారు చార్జింగ్‌కు పాఠశాల విద్యుత్‌ను వాడుకోవడం చూస్తుంటే వారి కక్కుతి ఏ పాటిదో ఇట్టే అర్థమయిపోతుంది. గతంలో పాఠశాలలో వాడుకునే కరెంటుకు విద్యుత్ బిల్లులు కట్టాల్సి ఉండే... కానీ కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాసంస్థలకు ఉచిత కరెంటును అమలు చేస్తున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావిభారత పౌరులను తీర్చిదిదే ఒక ఉపాధ్యాయుడే కరెంటును తస్కరించడం దారుణమనే చెప్పాలి. కారును పాఠశాల ఆవరణలోకి తీసుకెళ్లి గేటు పెట్టి ఎవరూ చూడకుండా కారుకు విద్యుత్ ఛార్జింగ్ చేస్తున్న దృశ్యం కనిపించింది. ఈ దృశ్యాన్ని గమనించిన ఒక వ్యక్తి ప్రతిరోజు ఇలాగే చేస్తున్నారన్నారని తెలిపారు. ఉపాధ్యాయులు స్వతహాగా పొదుపురులని సమాజంలో చర్చించుకుంటూ ఉంటారు. పరులది తస్కరించి, డబ్బులను ఆదా చేసుకోవాలని చూడడం మాత్రం దారుణమే. ఈ విషయంపై ఉన్నతాధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే.

## డంపింగ్ యార్డ్‌ను తరలించాలి




నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ డంపింగ్ యార్డ్‌ను జననివాసాలకు దూరంగా తరలించాలని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ పట్టణ అధ్యక్షులు గోలీ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి డంపింగ్ యార్డ్‌ను సందర్శించి మాట్లాడారు. ఎయిమ్స్ బయో మెడికల్ వ్యర్థాలను గ్రామ జననివాసాల మధ్య వేయడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ చేశారు. బీబీనగర్ గ్రామానికి సంబంధించిన వ్యర్థాలు అలాగే ఎయిమ్స్ హాస్పిటల్ యొక్క బయో మెడికల్ వ్యర్థాలను పీర్లగుట్ట వద్ద డంప్ చేసి కాల్చి వేస్తున్నారని దీనివలన ఏర్పడిన విషవాయువులను పీల్చుకొని గ్రామస్తులు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉన్నదని అన్నారు. డంపింగ్ యార్డ్ ను తరలించని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రత్యక్ష ఆందోళన ఉందని వారు హెచ్చరించారు. లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన జైనపల్లి రోడ్డులో గల డంపింగ్ యార్డ్ ను ఎందుకు వినియోగంలోకి తీసుకువస్తలేరని సందర్భంగా అధికారులకు గుర్తు చేశారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, పంజాల మహేష్ గౌడ్, వంగరి పరంకుశం ,మహమ్మద్ కుతుబుద్దీన్, పొట్ట శ్రీనివాస్, పంజల ఈశ్వర్ గౌడ్, అశోక్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ పట్టణంలో గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరై, వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వాహనం ప్రారంభించే ప్రధాన ఉద్దేశం ప్రజలకు ఆహార భద్రత పై అవగాహన కల్పించడం, ఆహారంలో కల్తీని గుర్తించే విధానాలను ప్రజలకు అందించడం, అలాగే క్వాలిటీ ఫుడ్ వినియోగంపై ప్రజలను చైతన్యవంతులను చేయడమని తెలిపారు.జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్,తెలంగాణ గారి ఆదేశాల మేరకు ఈ వాహనాన్ని నల్గొండ జిల్లాలో కేటాయించారని, ఈ వాహనం ద్వారా స్థానికంగా తక్షణ పరీక్షలు నిర్వహించి, ఆహార నాణ్యతను నిర్ధారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి పి. స్వాతి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

## చందంపల్లి పాఠశాలలో స్వపరిపాలన



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్‌గా వంగూరి భాను ప్రసాద్, డిఈఓగా యార కార్తీక్, ఎంపీడీవోగా వరికుప్పల హిజ్కియా పాల్, ఎంఈఓగా మాచర్ల మధు, ప్రధానోపాధ్యాయులుగా ఇప్పలపల్లి శివ, ఉపాధ్యాయులుగా గోగుల శివాణి, పాలడుగు ప్రతీక్, గుంటోజు కోటేశ్వరి వరికుప్పల తులసి, మేడబోయిన సాయి తేజస్విని, పాలడుగు రితిక్, అనికా రాయ్, పాలడుగు కమలా రాణి, సామ్యూల్ పాల్, సముద్రాల చందు, బైరోజు కార్తీక్ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె నవీన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మునుగోటి ఎస్తేర, మాజీ సర్పంచ్ నూకల రఘునందన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఐ గోవర్ధన్, వి ఆదిత్య, బి అనిత వి శ్రీహరి, ఎస్.రమణశ్రీ, శ్రీనివాస్, యాదయ్య పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ -మునుగోడు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10 వరకు గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి , సమస్యల పరిష్కారం కోసం గ్రామాలలోని ప్రజలతో కలసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టే పోరుబాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ప్రభుత్వాల మెడలు వంచి ప్రజల సంక్షేమం కోసం ఉద్యమాలను నిర్వహించేందుకు ఈనెల 20 నుంచి 20 తేదీలలో అన్ని గ్రామాలలో, పట్టణ , వార్డులలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. నియోజవర్గ కేంద్రాలలో ఈనెల 24 ,25 ,26 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని ఆదేశించారు. ఈనెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాధర్నకు జిల్లాలోని అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మీర్యాల భరత్ , వేముల లింగస్వామి , ఎస్ వీరమల్లు , దొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేర్మట నుండి బంగారిగడ్డ లింకు రోడ్డుకు బీటి రోడ్డు వేయాలి

నవతెలంగాణ-చండూరు



మండలంలోని నేర్మట నుండి బంగారిగడ్డ లింకు రోడ్డుకు బీటి రోడ్డు వేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ్య కోరారు. గురువారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ఆ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల కోసంనిరంతరం పోరాడేదే సీపీఐ(ఎం) జెండానే అని ఆయన అన్నారు. నేర్మట నుండి లెంకలపల్లి, శేరి గూడెం, పుల్లెంల ఈ గ్రామాల లింకు రోడ్లకు బీటి రోడ్డు వేయాలనిఆయన ప్రభుత్వాన్ని కోరారు.సర్వేలో ఇంటి జాగా లేనటువంటి, పేదలు ఇల్లు లేనటువంటికుటుంబాలు, రేషన్ కార్డు లేనటువంటి కుటుంబాలు చాలామంది ఉన్నారని అనే విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈనెల 23నవాడవాడనాగ్రామ గ్రామానభగత్ సింగ్ వర్ధంతినినిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిబల్లెం స్వామి, నాయకులు ఈరటి వెంకటయ్య, ఎస్ కే జహంగీర్, వెంకన్న, యాదయ్య, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయ శక్తిపై ఎదగాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



యువత ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూనే స్వయం శక్తిగా ఎదగడానికి కృషి చేయాలని జిల్లా టిఆర్ఎస్ నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. గురువారం స్థానిక 60 ఫీట్ల రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రాఫికో ఇంటీరియర్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ అదునాతన యుగంలో ప్రపంచమంతా అత్యంత స్పీడుగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పట్టణాల్లో గృహాలను అందంగా వారికి తగ్గట్టుగా పలు రకాల వసతులతో గృహంలో కిచెన్‌లోగాని ఇతర రూమ్స్, హాస్పిటల్స్, షాపింగ్, పార్టీషియన్స్ తో పాటు గృహపకరణాలు వాడుతున్నారని వివరించారు. కాగా ఎక్కడో హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలో ఇలాంటి షాపులు నిర్వహించడం పరిసర ప్రాంత ప్రజలకు శుభ పరిణామం అన్నారు. ఈ షాపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు రఫిక్, నాయకులు మీలా వంశీ, బిక్కు మల్ల కృష్ణ, బజ్జూర్ శ్రీనివాస్ జూలకంటి నాగరాజు,బెజగం ఫణి, యామ సందీప్, కుక్కడువు బిక్షం, కళ్యాణ్, తండు వేణు, తుంగతుర్తి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్యుమెంట్ పోయినది

వరంగల్ పట్టణంలోని శివనగర్ కు చెందిన ఆడెపు మురళీధర్ తండ్రి సత్యనారాయణ గారికి సంబంధించిన ఆస్తి వివరములు కొలనుపాక గ్రామం, ఆలేరు మండలం, యాదాద్రిభువనగిరి జిల్లాలో కల సర్వే నెం.588,582,584,592/ఇ,593,598/ఆ,599/అ/1,549/ఉ/2,580/రు ,581/అ,583/ఆ,585,595/ఇ. ప్లాటు నం 308,342 ప్లాటుకు సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ 11061/2013 యాదగిరిగుట్ట నుంచి వరంగల్ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినవారు ఆడెపు మురళీధర్ **9372106660** నెంబర్ ను సంప్రదించగలరు...

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: AT MIRYALAGUDA**
**S.O.P.No. 01 OF 2025**

**Between:**

01) Smt. Karnati Haritha, W/o. Late Vijaya Bhaskar Reddy, age: 35 years, Occ: Household,
02) Karnati Anup Kumar Reddy, S/o. Late Vijaya Bhaskar Reddy, age: 15 years, Occ: Student,
03) Karnati Anuj Reddy, S/o. Late Vijaya Bhaskar Reddy, age: 13 years, Occ: Student,
(The petitioner nos.2 & 3 are being minors represented by their natural mother as guardian petitioner no.1 viz., Smt. Karnati Haritha).
All are residents of H.No.1-56, Peddavoora village and Mandal, Nalgonda District.

... Petitioners

AND

To whom so ever it may concern.

... Respondent

**NOTICE**

**To:**
To whom so ever it may concern.

That the above case is filed by the petitioners against the respondent for issuance of Succession Certificate as the legal heirs of late Karnati Vijaya Bhaskar Reddy, S/o Venkat Reddy and also to declare the petitioners as the owners and possessor of the ½ share of the residential house bearing door no.8-2-103/5/P, Sub-Plot No.5 in Sy.No.57 in an area of 178 square yards situated at Ward No.8, Block No.2, Maruthi Nagar, Shakthi Nagar, PNR Colony, Karmanghat village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Greater Hyderabad Municipal Corporation, under L.B. Nagar Circle, bounded by: East: Plot No.6 belongs to POdisetty Satyanarayana; West: Plot No.4 belongs to Rolakanti Kiran Kumar Reddy; North: Plot No.2 belongs to Anugu Sudhakar Reddy and South: 20 feet wide road and the said matter is posted on 17-03-2025 for your appearance. If you fail to appear on 17-03-2025 at 10.30 A.M., before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

**M.C. KOTI REDDY**
**B.A., LL.B.,**
**V. RAMA CHANDRA CHARYULU**
**B.A., LL.B., PGDCA**
**ADVOCATES, MIRYALAGUDA**
**Cell No:9963884898, 9440452240**
**Place: Miryalaguda**
**Date: 07-03-2025**

## ప్రజా పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**



ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, మహిళా నాయకురాలు ఎర్రబోతు పద్మ అన్నారు. రైతాంగ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం యాద్గారి పల్లి గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కట్ట మాధవరెడ్డి, బంటు గురువయ్య, కాకాని పెద్దలు, శ్రీనివాస్, రామాచారి, గువ్వల వెంకటయ్య మట్టయ్య, సైదులు, లింగస్వామి, శ్రీనివాసులు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎంజీయూను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ

### జాతీయస్థాయి నీట్ పరీక్ష నిర్వహణ సామర్థ్యం సదుపాయాలను పరిశీలన

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**



నీట్ 2025 నిర్వహణకు ఎంజీయూ కళాశాలలోనిసదుపాయాలను గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. వివరాలను రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె అరుణప్రియ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఎంజీయూ అధికారులు పాల్గొన్నారు.

### వికలాంగులకు యూడిఐడి కార్డు జారీ కోసం

## అన్ని వసతులూ ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నవతెలంగాణ-సూర్యాపేట**

వికలాంగులకు యూడిఐడి కార్డు జారీ కై ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సిబ్బందికి ఆయన యూడిఐడి పోర్టల్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన మాట్లాడుతూ మార్చి 2025 నుండి సదరం సర్టిఫికెట్ స్థానంలో 21 అంగ వైకల్యాలకి సంబంధించి యూనిక్ డిజబులిటి ఐడి కార్డు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. యూడిఐడి పోర్టల్‌లో లబ్ధిదారులు ప్రత్యేక్షంగా గానీ, మీ సేవ ద్వారా గానీ ధరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్‌కి వస్తుందని పేర్కొన్నారు. తదుపరి స్లాట్ బుకింగ్‌కి సంబందించిన వివరాలు మొబైల్ ద్వారా సందేశం లబ్ధిదారులకి పంపటం జరుగుతుందని తెలిపారు.



అనంతరం అంగవైకల్యం శాతం పరిశీలించి సర్టిపికెట్ ని యూడిఐడి పోర్టల్ లో అప్డేట్ చేసి యూడిఐడి కార్డు లబ్ధిదారుల ఇంటికి స్పీడ్ పోస్ట్ చేయాలని సూచించారు.

**మాత శిశు సంరక్షణ కేంద్రం సందర్శన**

మాత శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న గైనకాలజీ పోస్ట్ ఆపరేటివ్ వార్డు లో ఉన్న తల్లులకి,బేబీలకు అందిస్తున్న సేవలను సిబ్బంది ని ఆయన అడిగి తెలుసుకున్నారు.ఓపీ, ఐపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరుకి సంబందించిన రిజిస్టర్లని పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకి వైద్య సేవలు అందించాలన్నారు.బ్లడ్ బ్యాంక్, మైక్రో బయాలజీ, పాథలాజీ ల్యాబ్ లను,ఫార్మసి స్టోర్ ను పరిశీలించారు.బ్లడ్ యూనిట్ల వివరాలను అడిగగా 67 యూనిట్స్ సిద్ధంగా ఉన్నాయన్నారు. బ్లడ్ డోనెషన్ క్యాంపులు నిర్వహిం చాలన్నారు. ఫార్మసిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని లేని వాటిని ముందుగానే తెప్పించుకోవాలని ఆదేశించారు. జి జి హేచ్ ఆవరణలో నిర్మిస్తున్న నూతన బిల్డింగ్ ని కలెక్టర్ పరిశీలించారు.బిల్డింగ్ ప్లానింగ్ లో ఏమైనా మార్పులు చేర్పులు చేయాలని అనుకుంటే త్వరగా పూర్తి చేయాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిటీడెంట్ డాక్టర్ సత్యనారాయణ, ఆర్ యమ్ ఓ జనార్దన్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రశాంతి, ఎడి నెహ్రు నాయక్, టి ఎస్ డి యమ్ సి లోహిత్ రెడ్డి,సిబ్బంది, పాల్గొన్నారు.

## అన్నదాతల ఆశలు ఆవిరి... ఎండిపోయిన వరిచేలు

**నవతెలంగాణ-మోతే**

ఆరుగాలం కష్టంచే అన్నదాతలు శ్రీరామ్ సాగర్ కాలువ వస్తుందని ఆశపడి వరి సాగు చేశారు. ఇంకా వస్తుందేమోనని కండ్లు అప్పగించి చూశారు. లాభం లేదని తెలిసి నిరాశ చెందుతున్నారు .మండలంలో 19 వేల ఎకరాలలో వరి సేద్యం చేశారు. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువ కురిశాయని ఆశపడ్డారు. తీరా చూస్తే వాతావరణ మార్పులో తేడాలు వచ్చి భూగర్భ జలాలు బాగా అడుగంటి పోయాయి. గతంలో శ్రీరాంసాగర్ జలాలు ప్రవహించాయి. ఈ నియోజకవర్గంలో నీటిపారుదల మంత్రి ఉండగా శ్రీరామ్ సాగర్ జలాలు ఎందుకు పారడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉండగా విమర్శించినోళ్లు ప్రస్తుతం అధికారంలో ఉండగా ఎందుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నారు. శ్రీరామ్‌సాగర్ నీళ్లు పారక పోవటంవలనే బోర్లా బావులా అడుగంటి పొలాలు ఎండిపోయినాయి అని శాపనార్థాలు పెడుతున్నారు 19 వెల ఎకరాలలో 500 ఎకరాల్లో పంట



ఎండిపోయింది. ఎండిపోయిన వరిచేలలో పశు వులను మేపుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకో వారం రోజులలో శ్రీరాంసాగర్ జలాలు అందకపోతే ఆశలు వదులుకోవాల్సి వస్తుందని కోదాడ నియోజకవర్గంలోని మునగాల, నడిగూడెం రైతులు బెంగ పడుతున్నారు.

**మూడు బోర్లు వేస్తే వట్టిపోయాయి**

**నల్ల వెనె తండాకు చెందిన బానోత్ పూల్ సింగ్**

మూడు బోర్లు వేశాను. ఐదు ఎకరాల్లో వరిసాగుచేశాను. భూగర్భజలాలు అడుగంటడంతో బోర్లు వట్టిపోయాయి. సాగు చేసిన వరిచేను మొత్తం ఎండిపోయింది. ఇప్పటికే లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టాను. పంట చేతికొస్తదనుకుంటే ఎండిపోవడంతో పశువులను మేపుతున్నాను. గత 10 ఎండ్లలో ఎప్పుడు ఈ పరిస్థితి రాలేదు.

**ఎకరంన్నర పొలం ఎండిపోయింది బానోతు పద్మ**

ఎకరంన్నర పొలం నాటు పెట్టాను ఎండిపోయింది. గతంలో శ్రీరాంసాగర్ నీళ్ల ప్రవహించడంతో బోర్లలో నీళ్ల ఉండేవి. ఇప్పుడు నీళ్ల రాకపోవడంతో బోర్లు అడుగంటి నాయి.

**33 బోర్లు వేస్తే ఎండిపోయినవి**

**మొగ్గయ్య గూడెం గ్రామానికి చెందిన రైతు ధరావత్ బాలు**



మేము ముగ్గురం అన్నదమ్ముళ్లం. 30 ఎకరాల భూమి ఉన్నది. శ్రీరామ్ జలాలు వస్తే బోర్లలో నీళ్లు ఉండేవి. నీళ్లు రాకపోవడంతో 33 బోర్లలో మూడు బోర్లలో చుక్క చుక్క నీళ్ల రావడంతో పొలాలు ఎండిపోతున్నాయి.

## తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ఎన్నిక

- అర్హులందరికీసంక్షేమ పథకాలు అందుతాయి ఎమ్మెల్యే మందుల సామేలు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందుతాయని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ 14 మందితో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది చైర్మన్‌గా ఎల్సోజు చామంతి నరేష్, వైస్ చైర్మన్‌గా చింతకింది రాజగోపాల్ రెడ్డి మరియు 12 మంది డైరెక్టర్లతో కూడిన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై మాట్లాడారు. నిబద్ధతతో పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు దక్కుతాయని, కష్టపడే వరకు తగిన గుర్తింపు ఉంటుందని నూతనంగా నియమితులైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్సోజు నరేష్ విద్యార్థి దశ నుంచే రాజకీయాలలో చురుకుగా పాల్గొంటూ ఎస్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులుగా, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్‌గా, మండల అధ్యక్షులుగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా 2019వ సంవత్సరం నుండి నేటి వరకు మండల అధ్యక్షులుగా గ్రామ గ్రామీణ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ పటిష్టతే లక్ష్యంగా పనిచేస్తూ కొన్ని సంవత్సరాలుగా నిద్రాహారాలు మాని అధికారం లేకున్నా పార్టీ పటిష్టత కొరకు ఆటుపోట్లు ఎదుర్కొంటూ, గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా వాటిని వెంటనే పరిష్క రించుకుంటూ, ఆస్తులను సైతం లెక్కచేయకుండా పార్టీ కార్యకర్తలకు వెన్నెముకంగా ఉండి పార్టీని బలోపేతం చేస్తూ మొన్న జరిగిన ఎన్నికల్లో తిరుమలగిరి మండలంలో 7వేల మెజార్టీ రావడానికి కృషి చేశారన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వారికి పదవి దక్కుతుందని ఈరోజు చైర్మన్‌గా నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రైతులతో సమన్వయంతో ముందుకు సాగివారి సమస్యలు పరిష్కరించి రైతులు ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి దళారుల వ్యవస్థ లేకుండా చూడాలన్నారు. పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని ప్రభుత్వాన్ని మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు. రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాల ప్రవేశపెట్టారన్నారు. చరిత్రలో ఎన్నడలేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధు సర్కారుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది అన్నారు. కెసిఆర్ 10 ఏళ్ల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని విమర్శించారు. ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అర్హత కలిగిన వారందరికీ ఇండ్లతోపాటు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోనే రాష్ట్రం బాగుపడుతుందని, అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, రేవంత్ రెడ్డి



సారధ్యంలోనే తుంగతుర్తి నియోజకవర్గంలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తానన్నారు. అనంతరం మార్కెట్ చైర్మన్ గా ఎల్సోజు చామంతి నరేష్ ను నియామక పత్రాలపై సంతకం చేయించారు. మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్యేతో పాటు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో పాటు డైరెక్టర్లు దేశగాని రాములు, గాదరబోయిన ఉప్పలయ్య, బైరబోయిన సైదులు, కండే అంజయ్య, చెరుకు వేణుగోపాల్ రావు, మహమ్మద్ ఆఫీజ్, జంపాల రవీందర్, తాటిపాముల జలంధర్, బీరవోలు వాసుదేవ రెడ్డి, రాపాక సోమేష్, దొడ్డ రమేష్, మరియు కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్, పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్, కోదాడల అభివృద్ధికి నిధులు మంజూరు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్**

హుజుర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో అభివృద్ధి పనుల నిర్వహణకు గానూ రూ.49.59 కోట్లు మంజూరు చేయించినట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ పాఠశాలలకు



రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు గాను ఏక కాలంలో డబుల్ రోడ్ నిర్మించేందుకు గాను రూ. 30 కోట్ల ఆర్ అండ్ బి నిధులను ఆయన మంజూరు చేయించారు. అంతే గాక హుజుర్‌నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ జంక్షన్ నుండి హౌజింగ్ బోర్డు కాలనీ వరకు ఉన్న రహదారి ఆధునికీకరణకు గాను రూ.6 కోట్ల 50 లక్షలను ఆయన మంజూరు చేశారు. వీటితో పాటు హుజు ర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన నీటిపారుదలశాఖా డివిజనల్ కార్యాలయానికి రూ.7 కోట్ల 99 లక్షలతో పాటు కోదాడ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించ తల పెట్టిన నీటిపారుదల శాఖా సూపరెండెంట్ ఇంజినీర్ సర్కిల్ కార్యాలయానికి రూ.5 కోట్ల 10 లక్షల నిధులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా మంజూరు చేయించారు. అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేయించడం పట్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి: సీపీఐ(ఎం)

**నవతెలంగాణ-క్లాక్‌టవర్**

పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ పేదల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రకారం సంవత్సరానికి 12000 ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిందన్నారు. అది నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ కూలీలకు మాత్రమే ఇస్తామనడం సిగ్గుచేటన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూములు లేక యాంత్రికరణ పెరిగిన తర్వాత వ్యవసాయ పనులు లేక జీవనోపాధి కోసం పట్టణాలకు వలస వచ్చి అద్దె ఇండ్లలో ఉంటూ



అడ్డాల మీద కూలీలుగా జీవిస్తున్న పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ పట్టణ పేదల కు సంక్షేమ పథకాల అమలు కోసం పోరాట కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల 7న ఆర్డీవో కు వినతి పత్రం, ముఖ్యమంత్రికి లేఖ పై 12,13,14,15 తేదీలలో సంతకాల సేకరణ, 20న అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ నెల 24,25 రిలే దీక్షలు 26 ఆర్డీవో కార్యాలయం ముట్టడి, 28న కలెక్టరేట్ మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం లిపట్టణ పేదల సంఘం కన్వీనర్ గా దండెంపల్లి సత్తయ్య, మరో 25 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, అద్దంకి నరసింహ, గంజి నాగరాజు, భూతం అరుణ, లింగమ్మ, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్, గౌరీదేవి మధు, శ్రీవాణి లావణ్య సరస్వతి, జయమ్మ లింగమ్మ పద్మ అంజయ్య సిరిశాల గిరికుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**నవతెలంగాణ-గరిడేపల్లి**



మండలం గడ్డిపల్లి గ్రామంలోని 57 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమిని గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జవహర్ నవోదయ పాఠశాలను గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో మంజూరు చేసింది. ఈ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణలో భాగంగా మండల రెవెన్యూ శాఖ సర్వే నెంబర్ 57లో 30 ఎకరాలు కేటాయించింది. ఈ భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాస్ ఆర్ అండ్ బి డిఈ రమేష్, గరిడేపల్లి తహసిల్దార్ కవిత, ఆర్ఐ రాంబాబు, సర్వేయర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గురువారం మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన సోమన బోయిన లింగయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణ కేంద్రానికి చెందిన గడ్డం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక రవాణా

**నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్**

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మక్తా కొత్తగూడెం గ్రామానికి చెందిన బోయాని గణేష్, గుండాల గణేష్ , గుండాల రాకేశ్ నూతనకల్ మండలం తాల్లసింగారం గ్రామానికి జటంగి సౌనయ్య కు సంబంధించిన రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగింది. మండల పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మండల పరిదిలో ఉన్న ఏరు వెంబడి జెసిబి సహాయంతో గాతులు పెట్టడం జరిగింది .ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసు నమోదు చేస్తామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు

**నవతెలంగాణ-మద్దిరాల**

పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తున్న వ్యక్తి నీ పట్టుకొని బియ్యాన్ని సీజ్ చేసి వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరన్న తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం ఆరు గంటల సమయంలో మామిండ్లమడవ గ్రామానికి చెందిన షేక్ మాధార్ తండ్రి బఖారీ అనునతను ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్ బియ్యం 4 క్వింటాళ్లను చుట్టుపక్కల గ్రామాలలో లబ్ది దారుల వద్ద తక్కువ దరలకు కొనుగోలు చేసి కావలిసిన వారికి అదిక దరలకు అమ్ముటకు తన ఇంటి వద్ద నిల్వ చేసినట్లు సమాచారం మేరకు తనికి చేసి నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యం ను సీజ్ చేసి షేక్ మాధార్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమ వ్యాపారాలు, అక్రమ రవాణాలు చేసినట్లయితే వారిపై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

**నవతెలంగాణ-చౌటుప్పల్**



అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌ను అమలుచేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో డీవైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు హైద్రాబాద్ వేదికగా కాంగ్రెస్‌పార్టీ ప్రియాంక గాంధీ చేతులమీదుగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు కాగానే యూత్ డిక్లరేషన్‌ను అమలుచేస్తామని బహిరంగంగా ప్రకటించారని తెలిపారు. యూత్ డిక్లరేషన్‌లో మొదటి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోపు జాబ్ క్యాలెండర్ ప్రకటించి నియమకాలు చేపడ్తామని యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించినట్టు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా హామీలు అమలుకావడం లేదన్నారు. యువత పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రతి నెలా నాలుగువేల రూపాయల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి, అమలుచేయకుండా మోసగించారన్నారు. తెలంగాణ యువతకు 75శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్‌చేశారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుడ్డేటి సుర్జీత్, మండల అధ్యక్షులు బోదాసు నరేశ్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు మానె కుమారస్వామి, సాతిరి మనోజ్, దోనూరి శ్రావణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

**నవతెలంగాణ-రాజపేట**

మండలంలోని బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రీ ఫైనల్ తెలుగు పరీక్ష రాస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి పరిశీలించారు. ప్రధాన ఉపాధ్యాయుడు జక్కుల ప్రభాకర్ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని సూచించారు. బొందుగుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల ప్రభాకర్, భారతి, భావిక, జయలక్ష్మి, సోమిరెడ్డి, మాధవి రమేష్, పి.డి. ఐలోని శోభారాణి, గౌస్ పాషా, జరీనా, రఫిక్ తదితరులున్నారు. క్రమశిక్షణ పాఠశాల వాతావరణం విద్యార్థుల నుండి వచ్చిన సమాధానాల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి సంతోషపడ్డారు.

## నేటి నుండి మూడు రోజులపాటు సాగర మాత ఉత్సవాలు

**నవతెలంగాణ-నాగర్జునసాగర్**

ప్రతి ఏటా మార్చి నెలలో మూడు రోజులు పాటు వైభవంగా నిర్వహించే సాగరమాత ఉత్సవాలు నేటి నుండి ఘనంగా నిర్వహించనున్నారు. ఆంధ్ర,తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశవ్యాప్తంగా మతాలకు అతీతంగా ఈ సాగరమాత ఉత్సవాలలో పాల్గొనడం చెప్పుకోదగ్గ విషయం. పవిత్ర కృష్ణా నదికి కుడివైపు తీరాన మేరీ మాత సాగర మాత పేరుతో వెలసిన ఈ పుణ్యక్షేత్రం భక్తుల కోరికలను తీర్చే మందిరంగా నేటికీ విశిష్టతను చాటుకుంటుంది .దేశంలోనే ఎక్కడా లేని విధంగా ధూప దీప నైవిద్యాలతో హిందూ దేవాలయాల సంప్రదాయాలతో కొబ్బరికాయలు కొట్టడం, తలనీలాలు సమర్పించుకోవడం లాంటి హైందవ సంప్రదాయాలను పాటిస్తూ అన్ని మతస్తులను ఆకట్టుకుంటున్న ఏకైక క్రైస్తవ మందిరం సాగరమాత పుణ్యక్షేత్రం .1977 అక్టోబర్, 10 వ తేదీన గుంటూరు పీఠాధిపతి కాగితపు మరియదాసు




ఈ పుణ్యక్షేత్రాన్ని ప్రారంభించారు .2011 వ సంవత్సరంలో గుంటూరు పీఠాధిపతులు గాలి బాలి కృష్ణా తీరాన 20 జపమాలల స్తంభాలను ,ధ్యాన మందిరాలను ప్రారంభించగా నేటికీ అవి భక్తులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి .ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు మూడు రోజులు పాటు సాగర మాత ఉత్సవాలు కొనసాగనున్నాయి. సాగర మాత మందిరా సముదాయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో, రంగురంగులతో అలంకరించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా గురువారం రాత్రి నవదిన తేరు ప్రదర్శన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర మాత మందిర విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ మాట్లాడుతూ 7వ తేదీన ఉత్సవాలు ప్రారంభ ప్రక్రియలో భాగంగా ఉదయం 5: 30కు సాగరమాత విచారణ గురువులు పాలిశెట్టి బాలసాగర్ ఆధ్వర్యంలో దివ్య బలి పూజ ,6.30 నిమిషాలకు గురు జోసెఫ్ తంబి అన్నెం చే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ,9.30 నిమిషములకు భక్తులకు ఆహ్వానం, జపమాల1.00 కు అన్నదాన కార్యక్రమం, 2 గంటలకు వాక్య పరిచర్య, స్వస్థత ప్రార్ధనలు , సాయంత్రం 5. ప్రత్తిపాడు 30 నిమిషాలకు గురువులు ప్రత్తిపాటి మరియదాసు చే పూజా కార్యక్రమం ,రాత్రి 7 .30 నిమిషాలకు కోపత్తులచే తేరు ప్రదర్శన, 8 గంటలకు సాగర్ మాత కళాకారులచే 'యోసేపు చరిత్ర 'బుర్రకథ రాత్రి 9 గంటలకు రక్త బలి నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## వీధి వ్యాపారులకు 'గుర్తింపు' ఏది

- ఏండ్లుగా రోడ్లవెంట వ్యాపారం చేస్తూ జీవనం
- గుర్తింపు కార్డులు ఇవ్వని ప్రభుత్వం
- వీధి వ్యాపారులపై మున్సిపాలిటీ, ట్రాఫిక్ పోలీసుల చిన్నచూపు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

పురపాలక సంఘాలలో వీధి వ్యాపారులను మునిసిపాలిటీ అధికారులు, మునిసిపాలిటీ సిబ్బంది చిన్నచూపు చూస్తున్నారు. ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డు ఇస్తానని తెలియజేసినప్పటికీ అమలుకు నోచుకోకపోవడంతో వీధి వ్యాపారులు ఒకవైపు ట్రాఫిక్ పోలీసులతో మరొకవైపు మునిసిపాలిటీ సిబ్బందితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరాల తరబడి రోడ్ల వెంట వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 14,868 మంది వీధి వ్యాపారులు ఉన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల గుర్తింపునకు సర్వే చేపట్టారు. ఇది జరిగి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వీధి వ్యాపారులకు ఎలాంటి గుర్తింపు కార్డులు మంజూరు కాలేదు. పట్టణాలలో జోన్లుగా విభజించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి



వ్యాపారం చేసుకునే ప్రాంతాలకు గ్రీన్ జోన్ నిర్వహించని ప్రాంతాలకు ఆరెంజ్ జోనుగాను అనుమతి లేని ప్రదేశాలకు ఎరుపు జోన్ గాను పరిగణించాలి కానీ ఈ విధానం ఎక్కడ మున్సిపాలిటీలలో అమలు కావడం లేదు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో వీధి వ్యాపారులు 6,848 మంది ఉండగా కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 4,216 మంది, హుజూర్నగర్ మున్సి పాలిటీ పరిధిలో 2006 మంది, తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 966 మంది, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 830 మంది ఉన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ హైస్కూల్ ప్రహరి గౌడనానుకొని వీధి వ్యాపారుల కోసం చిన్న చిన్న దుకాణాల సముదాయాన్ని నిర్మించారు. అది నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వ్యాపారస్తులకు మాత్రం కేటాయించలేదు.

**అమలుకు నోచుకోని మార్గదర్శకాలు..**

మున్సిపాలిటీలలో వీధి వ్యాపారుల విషయంలో ఎటువంటి మార్గదర్శకాలు అమలు కావడం లేదు. దీనికి తోడు రోజురోజుకు పట్టణాల్లో ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. ట్రాఫిక్ సిగ్నల్ కూడా పనిచేయడం లేదు. ప్రధాన రహదారుల వెంట వ్యాపారాలు చేయడంతో పాటు వాహనాలు నిలుపుతుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. వీధి వ్యాపారులకు కూడా ట్రాఫిక్కు ఆటంకం లేకుండా ప్రత్యేక ప్రాంతాన్ని గుర్తించి వారికి అనుమతించినట్లయితే ట్రాఫిక్ సమస్య లేకుండా పోతుంది. వీధి వ్యాపారులు కూడా నష్టం లేకుండా వ్యాపారాలు జరుగుతాయి. వారి జీవనోపాధి మెరుగుపడుతుంది. ప్రభుత్వాలు వీధి వ్యాపారులకు సంబంధించి సరైన మార్గదర్శకాలు విడుదల చేసి అమలు చేయాలి.